# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 11 సంచిక : 147 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | మంగళవారం 29 సెప్టెంబర్ 2026 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:11 Issue : 147 29-09-2026 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## ప్రతిభకు ప్రోత్సాహం..
## అంధుల క్రికెట్‌కు మంత్రి నారా లోకేశ్ భరోసా

**మంత్రి లోకేశ్‌తో సమావేశమైన భారత అంధుల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజయ్ రెడ్డి**



అమరావతి సెప్టెంబర్ 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌లో అంధుల క్రికెట్‌కు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని, క్రీడాకారులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా

- తరువాయి 2లో..

## ఉప్పొంగుతున్న గోదావరి పరవళ్లు



ధవళేశ్వరం, సెప్టెంబర్ 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరి వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వస్తున్న నీటి ప్రవాహంతో నీటిమట్టం పెరుగుతోంది.

ప్రస్తుతం బ్యారేజ్ నీటిమట్టం పదకొండు అడుగుల అరవై ఇంచులకు చేరింది.

- తరువాయి 2లో..

## ఉత్తరాదిన రికార్డు స్థాయిలో
# పడిపోయిన ఉష్ణోగ్రతలు..

- ముందస్తు శీతాకాలానికి సంకేతమా?
- ఉత్తర భారతంలో సెప్టెంబర్‌లోనే తగ్గిన ఉష్ణోగ్రతలు
- ఢిల్లీలో 2001 తర్వాత రెండో అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు
- భారీ వర్షాలు, చల్లని గాలులే కారణమంటున్న వాతావరణ శాఖ
- ఇది వాతావరణ మార్పుల ప్రభావమేనని విశ్లేషిస్తున్న నిపుణులు
- రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మళ్లీ పెరిగే అవకాశం



అమరావతి సెప్టెంబర్ 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సాధారణంగా అక్టోబర్ తర్వాత ప్రారంభమయ్యే చలి, ఈసారి సెప్టెంబర్‌లోనే ఉత్తర భారతాన్ని పలకరించింది. ఢిల్లీ సహా పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అసాధారణంగా పడిపోవడంతో శీతాకాలం ముందే

- తరువాయి 2లో..

## మచిలీపట్నం-కర్నూలు మధ్య
# కొత్త ఎక్స్ ప్రెస్ రైలు

- మచిలీపట్నం-కర్నూలు మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలుకు కేంద్రం ఆమోదం
- విజయవాడ, గుడివాడ, నంద్యాల మీదుగా కొనసాగనున్న సర్వీసు
- వారానికి మూడు రోజులు రెండు దిశల్లోనూ రైలు రాకపోకలు
- కోస్తా, మధ్య ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల మధ్య మెరుగైన అనుసంధానం
- రాత్రిపూట మచిలీపట్నం నుంచి, పగటిపూట కర్నూలు నుంచి ప్రయాణం



అమరావతి సెప్టెంబర్ 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా, రాయలసీమ ప్రాంతాల మధ్య ప్రయాణించే వారికి భారతీయ రైల్వే శుభవార్త అందించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మచిలీపట్నం, కర్నూలు సిటీ మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ప్రారంభించేందుకు ఆమోదం తెలిపింది. ఈ రైలు విజయవాడ, గుడివాడ, నంద్యాల మీదుగా ప్రయాణిస్తూ కీలక ప్రాంతాలను కలుపుతుంది. సుమారు 499 కిలోమీటర్ల దూరం ప్రయాణించే ఈ సర్వీసు, వారానికి మూడు రోజుల చొప్పున రెండు దిశల్లోనూ అందుబాటులో ఉండనుంది.

ఈ రైలు మచిలీపట్నం నుంచి కర్నూలుకు సోమ, బుధ, శనివారాల్లో ఈ రైలు నడవనుంది. మచిలీపట్నంలో సాయంత్రం 4:55 గంటలకు బయలుదేరి, రాత్రంతా ప్రయాణించి మరుసటి రోజు ఉదయం 5:45 గంటలకు కర్నూలు సిటీకి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో, కర్నూలు సిటీ నుంచి మంగళ, గురు, ఆదివారాల్లో ఉదయం 9:30 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 9:35 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. ఈ సమయాలు రాత్రి ప్రయాణికులకు, అలాగే పగటిపూట ప్రయాణించాలనుకునే వారికి

- తరువాయి 2లో..

## బంగాళాఖాతంలో
# మరో వాయుగుండం..
### ఏపీకి వర్ష సూచన

- కోస్తాంధ్ర, రాయలసీమలో తేలికపాటి వర్షాల అంచనా
- గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం
- రానున్న 72 గంటల్లో బంగ్లాదేశ్ వైపు తీరం దాటే సూచన
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక

అమరావతి సెప్టెంబర్ 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



బంగాళాఖాతంలో కొత్తగా ఏర్పడిన వాయుగుండం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేసింది. మయన్మార్, అండమాన్ దీవుల సమీపంలో ఏర్పడిన

- తరువాయి 2లో..

## భారీ వర్షాలకు ఏపీలో 44 వేల హెక్టార్లలో
# పంట నష్టం

- బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండంతో ఏపీలో పంటలకు తీవ్ర నష్టం
- 44,029 హెక్టార్లలో వ్యవసాయ, 1,734 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్టు అంచనా
- రాష్ట్రవ్యాప్తంగా 2,405 కిలోమీటర్ల రోడ్లు ధ్వంసం
- రోడ్ల పునరుద్ధరణకు సుమారు రూ.1,498 కోట్లు అవసరమని ప్రభుత్వం వెల్లడి
- పంట నష్టాన్ని పక్కాగా అంచనా వేయాలని అధికారులకు మంత్రుల ఆదేశాలు



అమరావతి సెప్టెంబర్ 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా కురిసిన భారీ వర్షాలు ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. రాష్ట్రవ్యాప్తంగా వేల హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలు దెబ్బతినగా, వేల కిలోమీటర్ల మేర రహదారులు ధ్వంసమయ్యాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో పంటలు, మౌలిక సదుపాయాలకు కలిపి రూ.1,500 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్టు తెలుస్తోంది. నష్టాన్ని అంచనా వేసి, సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది.

**పంట నష్టంపై పక్కాగా లెక్కలు తీయాలి: మంత్రి అచ్చెన్నాయుడు**

భారీ వర్షాల వల్ల జరిగిన పంట నష్టంపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు

- తరువాయి 2లో..

## 2029 ఎన్నికల్లోగా మంగళగిరిలో
# ప్రతి గడపకు తాగునీటి కనెక్షన్!

- భూగర్భ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ గ్యాస్ కనెక్షన్ కూడా పూర్తి చేస్తాం
- వచ్చే ఏడాది వంద పడకల ఆసుపత్రి ప్రారంభిస్తాం
- మంగళగిరి నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ మొదలైంది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి
- మూడో విడత పట్టాల పంపిణీలో మంత్రి నారా లోకేష్
- మన ఇల్లు -- మన లోకేష్ కార్యక్రమంలో 372మందికి శాశ్వత పట్టాలు





తాడేపల్లి సెప్టెంబర్ 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మంగళగిరిలో 2029 ఎన్నికల లోపు ప్రతి గడపకి తాగునీటి కనెక్షన్, అండర్ గ్రౌండ్ గ్యాస్ కనెక్షన్, భూగర్భ డ్రైనేజి పూర్తిచేసే బాధ్యత నేను తీసుకుంటా, ఆనాడు ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నానని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తాడేపల్లి మండలం కుంచనపల్లి శ్రీశ్రీనివాస కన్వెన్షన్స్ లో మన ఇల్లు -- మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా మంత్రి లోకేష్ చేతుల మీదుగా 372మందికి శాశ్వత పట్టాలు, పిఎంఎవై మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మంగళగిరిలో 100 పడకల ఆసుపత్రి ఇక్కడ ప్రజల దశాబ్దాల కల. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎవ్వరూ ఊహించని రీతిలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. వచ్చే సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఆసుపత్రి పనులు పూర్తి చేసి ప్రజలకి అంకితం చేసే బాధ్యత మేం తీసుకుంటాం. మహానాడు

- తరువాయి 2లో..

## విశాఖ మెట్రోకు
# కేంద్రం గ్రీన్ సిగ్నల్

అమరావతి సెప్టెంబర్ 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఆంధ్రప్రదేశ్‌లోని పారిశ్రామిక మరియు వాణిజ్య హబ్‌గా విరాజిల్లుతున్న విశాఖపట్నం నగర వాసుల చిరకాల స్వప్నమైన మెట్రో రైలు ప్రాజెక్టుకు ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. నగరంలో రవాణా వ్యవస్థను మరింత ఆధునీకరించే లక్ష్యంతో ప్రతిపాదించిన ఈ మెట్రో ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన మార్గం సుగమమైంది. త్వరలోనే పనులు ఊపందుకోనున్న ఈ ప్రాజెక్టుపై ఉత్తరాంధ్ర ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మెట్రో ప్రాజెక్టును అత్యంత అధునాతన వసతులతో సుమారు రూ. 11,488 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. మొత్తం 46.22 కిలోమీటర్ల పొడవైన మార్గంలో 43 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ప్రధానంగా మూడు వేర్వేరు కారిడార్లుగా రూపుదిద్దుకోనుంది: మొదటి లైన్: కూర్మన్నపాలెం నుండి కొమ్మాది వరకు ప్రధాన మార్గంగా ఉంటుంది. రెండవ లైన్: గురుద్వారా నుండి పాత పోస్టాఫీసు వరకు నగర కేంద్రం గుండా సాగుతుంది. మూడవ లైన్: తాడిచెట్లపాలెం నుండి చినవాల్తేరు వరకు కనెక్టివిటీని అందిస్తుంది. నగర ప్రజల ప్రయాణ సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ మెట్రో మార్గాన్ని రాబోయే కాలంలో మరింత విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. ఇందులో భాగంగా భవిష్యత్తులో ఈ మెట్రో రైలు సేవలను ప్రతిపాదిత భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు పొడిగించే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే విశాఖలో ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా తొలగిపోయి, ప్రయాణం ఎంతో సులభంగా మారుతుంది.

## విజయవాడ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవానికి
# విజయవాడ ఉత్సవ్ ప్రతీక

- దసరా వేళ నగరాన్ని దేశంలోనే ప్రముఖ ఉత్సవ వేదికగా తీర్చిదిద్దుతాం
- అక్టోబర్ 11 నుంచి 20 వరకు విజయవాడ ఉత్సవ్-2.0 ప్రారంభం
- కళలు, పర్యాటకంతో స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్




విజయవాడ, సెప్టెంబర్ 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విజయవాడ ఉత్సవ్ లాంటి ఉత్సవాల వల్ల నగరానికి సరికొత్త ఉత్సాహాన్ని తీసుకురావడంతో పాటు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతాయని, ఆటో డ్రైవర్లు, చిరువ్యాపారులు తదితర అనేక వర్గాలకు ఉపాధి కల్పిస్తూ స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ల మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. నగరంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ కళా వేదికలో సోమవారం నిర్వహించిన విజయవాడ ఉత్సవాల కర్టెన్ రైజర్ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ హాజరై మాట్లాడుతూ... విజయవాడ నగరానికి ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంతో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్-2.అని అన్నారు. విజయవాడ ఉత్సవాల నిర్వహణకు చొరవ తీసుకున్న ఎంపీ కేశినేని చిన్ని, 'సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ' నిర్వాహకులు, గత ఏడాది చాలా ఉత్సవాలను నిర్వహించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కళలు, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఇలాంటి

- తరువాయి 2లో..

## ఆక్వా వ్యర్థాల నుంచి వచ్చే అనర్థాల నివారణకు చర్యలు

- ప్రాసెసింగ్ యూనిట్లలో పర్యావరణ ప్రమాణాల అమలుకు ప్రత్యేక పర్యవేక్షణ
- రాష్ట్రంలో జల వనరుల పరిరక్షణకు చర్యలు ముమ్మరం
- శుద్ధి చేయని వ్యర్థాలతో నదులు, కాలువలు, భూగర్భ జలాల నాణ్యతకు దెబ్బ
- మత్స్య సంపద, వ్యవసాయంతో పాటు ప్రజల ఆరోగ్యానికి ముప్పు
- నిర్దేశిత ప్రమాణాలు పాటించని యూనిట్లపై నియంత్రణ చర్యలు
- ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్

అమరావతి సెప్టెంబర్ 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆక్వా వ్యర్థాల కారణంగా ఉత్పన్నమయ్యే అనర్థాల నుంచి జలవనరులను పరిరక్షించే విధంగా నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆక్వా ప్రాసెసింగ్, ఆక్వా ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లు నిర్దేశిత పర్యావరణ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులను ఆదేశించారు. జల వనరుల పరిరక్షణ, కాలుష్య నివారణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. శుద్ధి చేయని ఆక్వా వ్యర్థాల్లో పరిమితికి మించి హానికారక రసాయనాలు ఉండడం వల్ల నదులు, కాలువలు, సాగర సంగమ ప్రాంతాలతోపాటు భూగర్భ జలాలు కూడా కాలుష్య బారినపడి, అది ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బ తీస్తుందని తెలిపారు. ఆక్వా ప్రాసెసింగ్, ప్రీ-ప్రాసెసింగ్

- తరువాయి 2లో..





తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## రైతుల చర్చలతోనే భూసేకరణ సాధ్యం!

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం రేచర్ల, చింతల పూడి ప్రతిపాదిత బొగ్గు గనులు (యు.సి.జి )కి సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్టు (డిపిఆర్) ప్రకటిం చకుండా రైతులు, ప్రజల జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు చలగాటం ఆడుతున్నాయి. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ప్రభుత్వాలు ఏకపక్ష నిర్ణయాలు చేస్తున్నాయి. రూ. లక్షల కోట్లు విలువ కలిగిన ప్రజా సంపదను రిల యన్స్ కంపెనీకి ఏ విధంగా కట్టబెడతారో చెప్పడం లేదు. భూగర్భ బొగ్గు గ్యాసిఫికేషన్ (యూసీజీ) ప్రాజెక్టు సంబం ధించిన వాస్తవ విషయాలు ప్రజలకు, రైతులకు తెలియజే యకుండా పెద్దకంపెనీకి లీజు కట్టబెట్టారు. రూ.2.73 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వస్తాయని ఈ ప్రాంతం అభివృద్ధి అవుతుందని మాయ మాటలు చెప్తూ ఆచరణలో జరిగే విధ్వంసం గురించి ప్రజలకు, రైతులకు వాస్తవ విష యాలు చెప్పడం లేదు. ప్రత్యక్షంగా 3500 నుండి 5వేల మందికి, పరోక్షంగా 35వేల మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వాలు చెబుతున్నాయి. బొగ్గు ఆధారిత గ్యాస్ ఉత్పత్తి చేసిన అన్ని దేశాలలో విధ్వంసం జరిగింది. ఈ ప్రాంతం లో ఆయిల్ పామ్, కోకో, కొబ్బరి, అరటి, మొక్కజొన్న, వరి, ఇతర అనేక ఉద్యాన, వాణిజ్య, ఆహార పంటలు పండు తున్నాయి. ఇక్కడ వ్యవసాయ కార్మికులకు ఈ పంటల ద్వారా సంవత్సరం అంతా పనులు దొరుకుతున్నాయి. ఉద్యాన పంటల ద్వారా మంచి ఆదాయం రైతులకు వస్తోంది.

**భూ సేకరణల్లో రైతు లకు తీవ్ర నష్టం జరిగింది**

సస్యశ్యామలంగా ఉన్న ఈ ప్రాంతంలో బొగ్గు ఆధారిత గ్యాస్ ఉత్పత్తి వలన జరిగే పర్యావరణం ముప్పు ఇతర అంశాలపై వాస్తవ విషయాలను వెల్లడించడం లేదు. ప్రజల జీవనానికి, పంటలకు నష్టం కలిగించే చాలా విష యాలపై స్పష్టత ఇవ్వడం లేదు. ఇంతవరకు ప్రజా ప్రతి నిధులు గానీ, అధికారులు గానీ గ్రామసభలు జరిపివాస్తవ విషయాలను ప్రజలకు, రైతులకు తెలియజేయలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టె పనిలో ఉన్నాయి. గతంలో జరిగిన భూ సేకరణల్లో రైతు లకు తీవ్ర నష్టం జరిగింది. గ్రీన్ ఫీల్డ్ హైవే, చింతలపూడి ఎత్తిపోతల పథకం, పోలవరం ప్రాజెక్టు, ఇతర భూసేకరణ ల్లో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న అను భవాలున్నాయి. 2013 భూసేకరణ చట్టం అమలు కావ డం లేదు. యూజీసీ ప్రాజెక్టు కోసం 8562ఎకరాలు భూ సేకరణ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. శెట్టివారి గూడెంలో 77 ఎకరాలు ముందుగా పైలెట్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ చేస్తామంటున్నారు.

**బలవంతంగా లాక్కునే ప్రయ త్నాలు**

చింతలపూడి మండలం లోని చింతలపూడి, రేచర్ల, వెంకటాపురం, వెంకటాద్రి గూడెం, శెట్టివారిగూడెం, రాఘవాపురం, యర్రగుంటపల్లి, సీతానగరం, చింతంపల్లి తదితర గ్రామాలలో వేలాది ఎక రాలు రైతుల భూములు బలవంతంగా లాక్కునే ప్రయ త్నాలు ప్రభుత్వం ప్రారంభించింది. ఇప్పటికే స్థానిక ప్రజా ప్రతినిధులు రైతులతో చర్చలు జరుపుతూ మీకు ఎంత పరిహారం కావాలో చెప్పండి అని అడుగుతున్నారు. యు. సి.జి ప్రాజెక్టుకు మేము భూములు ఇవ్వలేమని రైతులు చెబుతున్నా వారి మాటలను బేఖాతరు చేస్తూ రెవిన్యూ అధికారులు భూములమీదకు సర్వేకువస్తున్నారు. భూగర్భం లో బొగ్గును మండించి సింథటిక్ గ్యాస్ను పైకి తెస్తారు. దీని నుండి హైడ్రోజన్, మెథనాల్, అమోనియా, సింథటిక్ నేచురల్ గ్యాస్, సింథటిక్ ఇంధనాలు తయారు చేస్తారు. 2030 నాటికి రోజుకు 2050 మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్స్ సింగ్యాస్ తయారు చేసే ప్లాంట్ అందు బాటులోకి వస్తుందనికంపెనీ చెబుతున్నది. చింతలపూడి, రేచర్ల బ్లాక్ ల్లో 150 కోట్ల టన్నుల బొగ్గు నిల్వ ఉన్నది. అన్ని అనుమతులు కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆదే శాలు ఇచ్చినట్టు వార్తలు వచ్చాయి. అయితే ప్రాథమికంగా ఇంతవరకు బొగ్గు గని ప్రాంత రైతులతో, ప్రజలతో చర్చిం చలేదు. ప్రజాభిప్రాయ సేకరణ చేయలేదు.

## ప్రతిభకు ప్రోత్సాహం.. అంధుల క్రికెట్‌కు మంత్రి నారా లోకేశ్ భరోసా

ఇచ్చారు. భారత అంధుల క్రికెట్ జట్టుకు మూడు ప్రపంచకప్‌లు అందించిన మాజీ కెప్టెన్, అర్జున అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి సోమవారం మంత్రి లోకేశ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అంధుల క్రికెట్ ఎదుర్కొంటున్న సవాళ్లు, క్రీడాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ఈ భేటీ అనంతరం మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. అజయ్ కుమార్ రెడ్డిని కలవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లో అంధుల క్రికెట్‌ను మరింత బలోపేతం చేయడం, రాష్ట్ర, దేశ స్థాయిల్లో ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులకు మద్దతుగా నిలవడం, ప్రత్యేకించి దృష్టి లోపం ఉన్న క్రికెటర్ల కోసం ప్రత్యేక క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం వంటి కీలక అంశాలపై చర్చించాం" అని లోకేశ్ తెలిపారు. అంధ క్రీడాకారుల ప్రతిభ, అకుంఠిత దీక్ష, వారు సాధించిన విజయాలు ఎంతో స్ఫూర్తిదాయకమని మంత్రి కొనియాడారు. "వారి ప్రతిభకు తగిన ప్రోత్సాహం, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా నిలుస్తుంది" అని ఆయన తన పోస్టులో స్పష్టం చేశారు. అజయ్ రెడ్డి వంటి క్రీడాకారులతో నేరుగా చర్చించి, ప్రభుత్వపరంగా పూర్తి మద్దతు ప్రకటించడం పట్ల రాష్ట్రంలోని అంధ క్రీడా వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

## ఉప్పొంగుతున్న గోదావరి పరవళ్లు

త్వరలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది.

**సముద్రంలోకి అడుగుల కొద్దీ నీటి విడుదల**

భారీ ప్రవాహాన్ని తట్టుకునేందుకు బ్యారేజ్ అన్ని గేట్లను తెరిచారు. దాదాపు లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి వదులుతున్నారు. అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నది పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టింది.

## పడిపోయిన ఉష్ణోగ్రతలు..

వచ్చేసిందా? అనే చర్చ మొదలైంది. భారీ వర్షాలు, చల్లని గాలుల కారణంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నిన్న ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ వాతావరణ కేంద్రంలో కనిష్ఠ ఉష్ణోగ్రత 21 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఇది 2001 తర్వాత సెప్టెంబర్ నెలలో నమోదైన రెండో అత్యల్ప ఉష్ణోగ్రత కావడం గమనార్హం. సాధారణం కంటే ఇది సుమారు మూడు డిగ్రీలు తక్కువ. నగరంలోని రిడ్జ్ ప్రాంతంలో ఏకంగా 16.8 డిగ్రీలకు పడిపోయి చలి తీవ్రతను పెంచింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలే కాకుండా గరిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే తక్కువగా నమోదయ్యాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా ఉత్తర భారతదేశంలో విస్తారంగా వర్షాలు కురిశాయి. ఈ వర్షాలు, దట్టమైన మేఘాలు, ఈశాన్య దిశ నుంచి వీస్తున్న చల్లని గాలుల కలయికతో రాత్రి ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయాయని వాతావరణ శాఖ అధికారులు వివరించారు. మరోవైపు, ఉత్తరాఖండ్‌లోని పర్వత ప్రాంతాల్లోనూ గత కొన్ని రోజులుగా వర్షాలతో పాటు మంచు కూడా కురుస్తోంది. ఈ పరిణామాలపై వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీ మాజీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ డీపీ డోభాల్ 'ఎన్డీటీవీ'తో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. సెప్టెంబర్‌లో మంచు కురవడం అనేది ఈ ప్రాంత సహజ వాతావరణంలో భాగమేనని ఆయన తెలిపారు. అయితే, వాతావరణ మార్పుల కారణంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మంచుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే ఇప్పుడు కురిసిన మంచు గడ్డకట్టి, ఎక్కువ కాలం నిలిచి ఉండే అవకాశం తగ్గిపోయిందని అన్నారు. గత దశాబ్ద కాలంలో హిమరేఖ (snowline) పైకి జరిగిపోయిందని, ఒకప్పుడు మంచు కురిసే ఎత్తైన ప్రాంతాల్లో ఇప్పుడు వర్షాలు పడుతున్నాయని ఆయన వివరించారు. అంతేకాకుండా అసలైన శీతాకాలంలో కురవాల్సిన మంచు కూడా ఆలస్యంగా కురుస్తోందని పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం నెలకొన్న ఈ చలి వాతావరణం తాత్కాలికమేనని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మళ్లీ క్రమంగా పెరుగుతాయని అధికారులు తెలిపారు. దీంతో ఇది ముందస్తు శీతాకాలం కాదనే విషయం స్పష్టమవుతున్నా, హిమాలయాల్లో మారుతున్న వాతావరణ సరళి మాత్రం దీర్ఘకాలిక ఆందోళనలకు దారితీస్తోంది.

## భారీ వర్షాలకు ఏపీలో 44 వేల హెక్టార్లలో పంట నష్టం

అచ్చెన్నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖల ప్రాథమిక నివేదికల ప్రకారం రాష్ట్రంలో మొత్తం 44,029 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 1,734 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్టు అధికారులు తెలిపారు. వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం, 190 మండలాల్లోని 1,229 గ్రామాల్లో సుమారు 71,796 మంది రైతులు పంట నష్టాన్ని ఎదుర్కొన్నారు. ఇప్పటివరకు 19 మండలాల్లో 45 గ్రామాలకు చెందిన 726 మంది రైతుల నష్టాన్ని అంచనా వేశారు. ఇక ఉద్యాన శాఖ అంచనాల ప్రకారం, 14 జిల్లాల్లోని 89 మండలాల్లో 5,777 మంది రైతులకు చెందిన 1,734 హెక్టార్ల పంటకు నష్టం వాటిల్లింది. ఇందులో 445 హెక్టార్ల మేర నష్టాన్ని అంచనా వేయగా, మిగిలిన ప్రాంతంలో లెక్కింపు కొనసాగుతోందని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో నష్టపోయిన ప్రతి రైతు వివరాలను పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. నష్ట అంచనాల్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, సమగ్రంగా వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.

**రోడ్ల పునరుద్ధరణకు రూ.1498 కోట్లు: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

మరోవైపు, వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు, భవనాల శాఖకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో 2,405 కిలోమీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయని, వీటి పునరుద్ధరణకు సుమారు రూ.1,498.30 కోట్లు అవసరమవుతాయని వెల్లడించారు. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలో 412 కిలోమీటర్ల రోడ్లు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 36 చోట్ల రోడ్లు కొట్టుకుపోగా, 9 చోట్ల గండ్లు పడ్డాయని తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఈ ప్రాంతాల్లో వెంటనే తాత్కాలిక మరమ్మతులు పూర్తి చేశామన్నారు. దెబ్బతిన్న రోడ్ల తాత్కాలిక పునరుద్ధరణకు రూ.162.09 కోట్లు, శాశ్వత మరమ్మతులకు రూ.1,336.83 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారని మంత్రి వివరించారు. త్వరలోనే దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించి, రవాణా వ్యవస్థను సాధారణ స్థితికి తీసుకొస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## బంగాళాఖాతంలో మరో వాయుగుండం..

ఈ వాయుగుండం, ప్రస్తుతం అండమాన్‌లోని మాయాబందర్‌కు 580 కిలోమీటర్ల దూరంలో తూర్పు-ఈశాన్య దిశలో కేంద్రీకృతమై ఉంది. ఇది వాయవ్య దిశగా బంగ్లాదేశ్ వైపు కదులుతోంది. రానున్న 12 గంటల్లో ఇది తీవ్ర వాయుగుండంగా బలపడి, సుమారు 72 గంటల్లో బంగ్లాదేశ్ తీరాన్ని తాకవచ్చని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ వాయుగుండం ప్రభావంతో ప్రభావిత ప్రాంతాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవలే ఉత్తరాంధ్ర తీరంలో కళింగపట్నం వద్ద ఒక తీవ్ర వాయుగుండం తీరం దాటడంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలతో పంట నష్టం జరిగిన నేపథ్యంలో తాజా హెచ్చరిక ప్రాధాన్యత సంతరించుకుంది.

## మచిలీపట్నం-కర్నూలు మధ్య కొత్త ఎక్స్ ప్రెస్ రైలు

అనుకూలంగా ఉన్నాయి. ఈ రైలు సర్వీసుకు గుడివాడ, విజయవాడ, నరసరావుపేట, వినుకొండ, దొనకొండ, మార్కాపురం రోడ్, కంభం, గిద్దలూరు, దిగువమెట్ట, నంద్యాల, బేతంచెర్ల, డోన్ స్టేషన్లలో వాణిజ్యపరమైన హాల్టులను కేటాయించారు. ఈ కొత్త రైలుతో కోస్తా జిల్లాల నుంచి పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు జిల్లాలకు ప్రత్యక్ష రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. విద్య, ఉద్యోగం, వ్యాపారం, వైద్య అవసరాల కోసం ఈ ప్రాంతాల మధ్య తరచూ ప్రయాణించే వేలాది మందికి ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రైలు నంబర్, ఛార్జీల వివరాలను రైల్వే శాఖ త్వరలో అధికారికంగా ప్రకటించనుంది.

## 2029 ఎన్నికల్లోగా మంగళగిరిలో ప్రతి గడపకు తాగునీటి కనెక్షన్!

కట్టకి రిటైనింగ్ వాల్, భూగర్భ డ్రైనేజి, తాగునీటి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం కావాలని ఎన్నికల సమయంలో అడిగారు. వాటిని ప్రణాళికా బద్ధంగా చేపట్టి, పూర్తి చేస్తాం.

**అత్యధిక మెజారిటీ నా బాధ్యత పెంచింది**

నేను మంగళగిరిలో పుట్టకపోయినా 2019లో మంగళగిరి నా సొంత ఊరుగా భావించి ఇక్కడ ఎమ్మెల్యేగా పోటీచేశా. ఇక్కడ ప్రజలను అర్థం చేసుకునేలోపే ఎన్నికలు అయిపోయాయి, 5300 ఓట్ల తేడాతో నేను ఆనాడు ఓడిపోయా. ఆ ఓటమి నాలో కసి పెంచింది. ఐదు సంవత్సరాలు కష్టపడి మీ మనసు గెలుచుకొని ఇక్కడనుంచే శాసనసభ్యుడిగా అసెంబ్లీకి వెళ్లాలని నిర్ణయించుకున్నా. ఎన్నికల ప్రచారంలో ఎన్ని ఓట్లతో నేను 2019లో ఓడిపోయానో, దానిపక్కన ఒక్క సున్నా పెట్టి ఆ మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరా. మీరు నన్ను ఎంత ఎక్కువ మెజారిటీతో గెలిపిస్తే అంత బలం వస్తుంది, చంద్రబాబు, పవనన్నతో పోరాడి నిధులు తెస్తానని ఆనాడు హామీ ఇచ్చా. మీ ఆశీస్సులతో ఆంధ్రరాష్ట్ర చరిత్రలోనే టాప్-3 మెజారిటీతో విజయం సాధించా. నేను 53వేల మెజారిటీ అడిగితే, 92వేల ఓట్ల ఆధిక్యతతో నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించారు. మీరిచ్చిన మెజారిటీతో నా బాధ్యత పెరిగింది. ఆనాటి నుంచి అహర్నిశలు మంగళగిరి ప్రజల గురించే ఆలోచిస్తున్నా.

**రూ.2వేల కోట్ల ఆస్తి పంపిణీ చేశాం**

2019 ఎన్నికల సమయంలో అనేకమంది నాయకులు మంగళగిరి ప్రజల ఇంటిపట్టాల సమస్యపై హామీ ఇవ్వాలని నన్ను కోరారు. ఆనాడు సమస్య అర్థం కాకపోవడంతో నేను హామీ ఇవ్వలేకపోయా. గత ఎన్నికల్లో గడపగడపకు వచ్చినపుడు దశాబ్ధాలుగా ఇక్కడే జీవిస్తున్న వారితో మాట్లాడాక సమస్య అర్థమైంది. సొంత ఇల్లు ఒక ఎమోషన్. కుటుంబమంతా చెమటోడ్చి కష్టపడి ఇల్లు కట్టుకున్నారు. అధికారులు, రాజకీయ నాయకులు ఆ ఇల్లు మీది కాదు, రేపు మాపో ఇక్కడ నుంచి వెళ్లిపోవాలని ప్రతిక్షణం భయపెట్టే పరిస్థితి ఆనాడు ఉండేది. దానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే ఆనాడు నేను హామీ ఇచ్చారు. మూడోవిడత సుమారు 400 మందికి శాశ్వత పట్టాలు కల్పిస్తున్నది మీ కూటమి ప్రభుత్వం. బట్టలు పెట్టి పసుపు,కుంకుమలతో పట్టాలు ఇస్తానని ఆనాడు ఇచ్చిన హామీ ఈరోజు నిలబెట్టుకుంటున్నా. మొదటి విడతలో 3,002, రెండోవిడతలో 2,670, మూడోవిడతలో 388 పట్టాలు కలిపి మొత్తం సుమారు రూ.2వేల కోట్ల విలువ ఆస్తికి ప్రజలకు శాశ్వత హక్కులు కల్పించింది ప్రజాప్రభుత్వం.

**రాష్టానికి దిక్సూచిగా మంగళగిరి మోడల్**

మంగళగిరి మొదటిపెట్టిన ప్రక్రియ ఈరోజు యావత్ రాష్ట్రవ్యాప్తంగా అమలవుతోంది. మంగళగిరిలో పట్టాల సమస్యను నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినపుడు ఆంధ్రప్రదేశ్ లో ఈ సమస్య ఎక్కడున్నా పరిష్కరించాల్సి ఉందని ఆయన నాతో చెప్పారు. అధికారులు, నాయకుల కనీసం ఒక్క గ్లాసు మంచినీరు కూడా తీసుకోకుండా ఇళ్లకు వెళ్లి వివరాలు తీసుకున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు మేమంతా ఒక పట్టుదల, కమిట్ మెంట్ తో పనిచేస్తున్నాం. మంగళగిరిలో వేసిన పునాది ఆంధ్ర రాష్ట్రానికి దిక్సూచిగా మారింది. ఇటీవల విశాఖపట్నంలో 29వేల పట్టాలను ప్రజాప్రభుత్వం ప్రజలకు అందించింది. త్వరలో విజయవాడలో కూడా మరో 24వేలమందికి అందించబోతోంది. ఇది గౌరవ ముఖ్యమంత్రి గారికి పేదల పట్ల ఉన్న కమిట్ మెంట్.

**దేశంలోనే ఆదర్శంగా నిడమర్రు స్కూలు**

ఇంకో పక్కన విద్యాశాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొచ్చా. కానీ సొంత నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఏదోఒకటి చేయాలన్న ఉద్దేశంతో నిడమర్రు స్కూలును భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తీర్చిదిద్దటం జరిగింది. మొన్న మంగళగిరిలో ఒక కార్యక్రమానికి వెళితే నిడమర్రు స్కూలులో వారి బిడ్డకు సీటు కావాలని నాతో గొడవపడింది. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ మంగళగిరి నుంచే మొదలైంది. ఇది కేవలం ఒక నిడమర్రు స్కూలు కాదు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఇదేవిధంగా తయారుచేయాలన్న ఆలోచనతో నేను పనిచేస్తున్నా. లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని పెద్దఎత్తున అభివృద్ధి చేస్తున్నాం. పార్కులు, కమ్యూనిటీ హాళ్లు, రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం. మూసేసిన అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించాం. సురక్షితమైన తాగునీరు అందించడానికి వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశాం. గుడులు, చర్చిలు, మసీదులను కూడా ఈరోజు ప్రజా ప్రభుత్వం అద్భుతంగా అభివృద్ధి చేస్తోంది. స్మశానాలను కూడా అభివృద్ధి చేస్తున్నాం.

**నాపై ఉంచిన నమ్మకానికి రుణం తీర్చుకుంటా**

మంగళగిరి ప్రజలకి అన్ని రకాలుగా అండగా నిలబడాలి, సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. 2019-24లో సొంత నిధులు ఖర్చుపెట్టి మంగళగిరి ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేశా. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ పనులు మేము ఆపలేదు. ఇంకా మెరుగ్గా ముందుకు తీసుకెళ్తున్నాం. మీరు నాపై ఉంచిన నమ్మకానికి మీ రుణం తీర్చుకుంటున్నా. మీకోసం అహర్నిశలు కష్టపడతా. ఎప్పుడూ మంగళగిరి ప్రజల గురించే ఆలోచిస్తున్నా. నేను వేరే ఏ పని పెట్టుకోవట్లేదు. నాకు ఎంత పని ఒత్తిడి ఉన్నా మంగళగిరి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నా మీ ఆశీస్సులు ఎప్పుడూ మాకు అవసరం. నాయకుల దగ్గర నుంచి ఓ కార్యకర్త నా వరకు అందరం మీ గురించే ఆలోచిస్తున్నాం. మీరు ఇచ్చిన మెజారిటీ వల్లే ఇంత పెద్దఎత్తున అభివృద్ధి చేయగలుగుతున్నాం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా గత ఎన్నికల్లో నన్ను గెలిపించినట్లుగానే కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి మంచి మెజారిటీతో గెలిపించండి.

**ఎక్కువ హామీలు ఇవ్వను...ఇచ్చినవన్నీ నిలబెట్టుకుంటా**

నేను ఎక్కువ హామీలు ఇవ్వను. కానీ ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకుంటా. డోర్ టు డోర్ కార్యక్రమం సమయంలో మీరు చెప్పిన సమస్యలన్నీ రాసుకున్నా. ప్రతిదీ నేను మానిటర్ చేస్తున్నా. పురోగతిపై ప్రతి వారం సమీక్ష చేస్తున్నా. దాంట్లో భాగంగా ఇంటి పట్టాల కార్యక్రమం చేపట్టాం. ఇంకా చేయాల్సిన కార్యక్రమాలు ఉన్నాయి. యుద్ధ ప్రాతిపదికగా చేయాల్సిన పనులన్నీ తొలుత చేపడుతున్నాం. భూగర్భ డ్రైనేజి, పైప్ లైన్ ద్వారా తాగునీరు, అండర్ గ్రౌండ్ గ్యాస్ పైప్ లైన్ ప్రక్రియ పూర్తయిన చోట వెంటనే రోడ్లు వేస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయ్, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల జయసత్య, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పడవల మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, రూరల్ అధ్యక్షుడు దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవానికి విజయవాడ ఉత్సవ్ ప్రతీక

ఉత్సవాలను నిర్వహిస్తోందన్నారు. అంతరించిపోతున్న తోలుబొమ్మలాట, డప్పు, తప్పెటగుళ్ళ వంటి జానపద కళారూపాలు, పౌరాణిక పద్య నాటకాలను పరిరక్షించడంతో పాటు కళాకారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. కళలు యువతలో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... విజయవాడకు ఘనమైన చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాశస్త్యం ఉందన్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా కనకదుర్గమ్మ ఆశీస్సులతో పది రోజుల పాటు ప్రజలంతా సోదరభావంతో ఉత్సవాలను జరుపుకోవాలనే సదుద్దేశంతో ఎంపీ కేశినేని చిన్ని ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక ఆర్థిక వ్యవస్థతో పాటు జిల్లా స్థూల ఉత్పత్తి (+ణఖా) కూడా పెరుగుతుందని తెలిపారు. ప్రజలు సంతోషంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్న మంత్రి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళల కోసం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకం సామాజిక, కుటుంబ సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతోందన్నారు. ఇదే స్ఫూర్తితో తన నియోజకవర్గమైన ధర్మవరంలోనూ సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా స్వర్ణాంధ్రప్రదేశ్, వికసిత భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. దేశంలోనే అతిపెద్ద దసరా ఉత్సవంగా తీర్చిదిద్దే లక్ష్యం అని అన్నారు. విజయవాడ దసరా ఉత్సవాలను దేశంలోనే ప్రముఖ ఉత్సవంగా తీర్చిదిద్దడంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహించేలా ప్రజలందరి భాగస్వామ్యంతో ఒక ప్రజా ఉత్సవంగా నిర్వహించాలన్నది లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పారిశ్రామికవేత్తలను విజయవాడ ఉత్సవ్ కు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ...లి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో పున్నమి ఘాట్‌లో జాతీయ స్థాయి 'సరస్ మేళా' ను తొలిసారిగా విజయవాడ పున్నమి ఘాట్‌లో ఈ నెల 8 నుంచి 23 వరకు జాతీయ స్థాయి 'సరస్ మేళా' నిర్వహిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. దేశవ్యాప్తంగా డ్వాక్రా, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం 650 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నగర ప్రజలు, వ్యాపారులు తమ ఇళ్లు, దుకాణాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, విజయవాడకు వచ్చే భక్తులకు ఘనమైన ఆతిథ్యం అందిస్తూ 'విజయవాడ ఉత్సవ్-2.0'ను విజయవంతం చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. గత ఏడాది ప్రజాప్రతినిధులు, నగర ప్రజల సహకారంతో ప్రారంభించిన 'విజయవాడ ఉత్సవ్-1' విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ల ప్రోత్సాహంతో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నామని చెప్పారు. దసరా నవరాత్రుల్లో కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు విజయవాడ ఆతిథ్యాన్ని, నగర సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పేలా ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 11 నుంచి 20 వరకు 'విజయవాడ ఉత్సవ్-2.0'ను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నగరంలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియం, పున్నమి ఘాట్, సిద్ధార్థ సైన్స్ కళాశాల ప్రాంగణాల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, వెనిగండ్ల రాము, శాసనమండలి సభ్యులు వర్ల రామయ్య, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతిక సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా వ్యర్థాల నుంచి వచ్చే అనర్థాల నివారణకు చర్యలు

యూనిట్ల నుంచి వెలువడుతున్న కాలుష్య ప్రభావం, నివారణ చర్యలపై ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 119 ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు, 12 ఆక్వా ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లు పనిచేస్తున్నాయని, ఉప ముఖ్యమంత్రివర్యుల సూచనల మేరకు ఈ యూనిట్లలో పర్యావరణ ప్రమాణాల అమలును నిర్ధారించేందుకు విస్తృత స్థాయిలో తనిఖీలు, నమూనాల సేకరణ, పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఏపీపీసీబీ అధికారులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. 82 యూనిట్ల నుంచి నమూనాలు సేకరించగా, కొన్నింటిలో పీహెచ్ లెవల్స్, నీటిపై తేలియాడే ఘన వ్యర్థాలు, బీఓడీ వంటి కీలక ప్రమాణాల్లో మార్పులు గుర్తించారు. పర్యావరణ ప్రమాణాలు పాటించని 10 యూనిట్లకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు, వివరణ ఇచ్చేందుకు, దిద్దుబాటు చర్యలకు రెండు వారాల గడువు ఇచ్చినట్టు తెలిపారు. నిరంతరాయంగా ఉల్లంఘనలకు పాల్పడే యూనిట్లపై పర్యావరణ చట్టాల మేరకు నియంత్రణ చర్యలు తీసుకోనున్నట్టు అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "కాలుష్యాన్ని మూలంలోనే గుర్తించి, నివారించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి విడుదలయ్యే వ్యర్థ జలాలు నదులు, కాలువలు, చెరువులు, సాగర సంగమ ప్రాంతాలు, భూగర్భ జలాలతో పాటు ఇతర జల వనరులపై ప్రతికూల ప్రభావం చూపకుండా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరం. వ్యర్థ జలాల్లో బీఓడీ స్థాయిలు అధికంగా ఉంటే నీటిలో కరిగిన ఆక్సిజన్ శాతం తగ్గి జలచర జీవ వ్యవస్థలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా మత్స్య సంపదపై ప్రతికూల ప్రభావం పడుతుంది. అలాగే టీఎస్ఎస్ (ఖూా) స్థాయిలు పెరగడం వల్ల నీటి నాణ్యత క్షీణించి, జలచర జీవుల ఆవాసాలు ప్రభావితమవుతాయి. అసాధారణ జూం స్థాయిలు కూడా జలచర జీవులపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. నీటి నాణ్యత క్షీణించడం వల్ల మత్స్య సంపద, వ్యవసాయం, పశుపోషణతోపాటు నీటి వనరులపై ఆధారపడిన జీవనోపాధులు దెబ్బతినే ప్రమాదం ఉంది. జల వనరుల వినియోగ సామర్థ్యంపై ప్రభావం పడి ప్రజారోగ్యానికి ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉంది. ఆక్వా ప్రాసెసింగ్, ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లలో క్రమం తప్పకుండా నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించడం ద్వారా సమస్యలను ముందుగానే గుర్తించి నివారించే దిశగా చర్యలు చేపట్టాలని, యూనిట్లకు దిద్దుబాటుకు అవకాశం కల్పిస్తూ, ఉల్లంఘనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆక్వా యూనిట్లు పర్యావరణ ప్రమాణాలు సమర్థవంతంగా పాటించేలా చేయడమే లక్ష్యమ"ని స్పష్టం చేశారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా




తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
మంగళవారం 29 సెప్టెంబర్ 2026


## 2వ ఇంటర్ స్టేట్ కరాటే టోర్నమెంట్‌లో ముమ్మిడివరం విబ్జియార్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



ముమ్మిడివరం సెప్టెంబర్ 28 (తెలుగు రాష్ట్రం విలేఖరి)

అమలాపురంలో ఆదివారం నిర్వహించిన 2వ ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026లో ముమ్మిడివరం విబ్జియార్స్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. పురుషుల విభాగంలో అభినవ్ , మణిదీప్ గోల్డ్ మెడల్స్ సాధించగా మహిళల విభాగంలో పవనవల్లి , వర్ణిక , గీతిక రజత పతకలు సాధించినట్టుగా స్కూల్ కరస్పాండెంట్ ఉ ప్రిన్సిపల్ విష్ణుప్రియ గారు తెలియజేశారు మరియు స్కూల్ ఉపాధ్యాయులు అభినందించారు జీవితంలో మరిన్ని మెడల్స్ సాధించి స్కూల్ కి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు ఈ సందర్భంగా కరాటే మాస్టర్ రారాజు ను అభినందించారు

## నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓసెన్ టెక్నాలజీ (ఎన్ ఐ ఓ)టి ఆధ్వర్యంలో అంతర్జాతీయ తీర ప్రాంత పారిశుద్ధ్య దినోత్సవం

అమలాపురం సెప్టెంబర్ 28 తెలుగు రాష్ట్ర న్యూస్

అంతర్జాతీయ తీరప్రాంత పారిశుధ్య దినోత్సవం - 2026 వాసలతిప్ప బీచ్ లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓసెన్ టెక్నాలజీ (ఎన్ ఐ ఓ టి) చెన్నై వారి ఆదేశాలతో ఎస్. యానాం ఎన్ఐఓటి హెచ్ ఎఫ్ రాడార్ రిమోట్ సైట్ ఇంచార్జ్ అయితాబత్తుల రాజశేఖర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ తీరప్రాంత పారిశుధ్య దినోత్సవం - 2026 (ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీన్ అప్ 2026) కార్యక్రమము జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చల్లపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నిమ్మకాయల చెల్లయ్యనయుడు, అమలాపురం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గోలకోటి చిన్న, నియోజకవర్గం అమలాపురం ఎస్సి సెల్ అధ్యక్షులు ఈతకోట నాగేశ్వరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశుభ్రమైన తీరం సురక్షితమైన సముద్రం అనే లక్ష్యంతో సముద్ర తీర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సముద్రతీరంలో ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్తను వేయకుండా స్థానికులు నిరోధించడం ద్వారా సముద్ర జీవులను పరిరక్షించవచ్చునని తీర ప్రాంత పర్యావరణ సమతుల్యత కాపాడుకోవచ్చని తెలిపారు తీర ప్రాంతం ఎల్లప్పుడూ సుందరంగా అందంగా కనిపించేలా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొల్లు రాంబాబు కొల్లు శ్రీనివాసరావు బాలసాడి వెంకటేష్ పెసంగి రామకృష్ణ కర్రి వడ్డీకాసులు సుంకర రాంబాబు పోలిశెట్టి చంటి గోలకోటి భీమశంఖర్ మల్లాడి ధర్మారవు మైల అర్జునరావు పొనమండ లోవరాజు కర్రి గోవిందరాజు హై స్కూల్ హెచ్ ఎమ్, పంచాయతీ అధికారులు, హై స్కూల్ విద్యార్థులు, సిబ్బంది ఉపాధి కూలీలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## జీవి మాల్ పబ్లిక్ రోడ్డు ఆక్రమణపై కలెక్టర్ కి బొంతు రమణ ఫిర్యాదు

అమలాపురం, సెప్టెంబర్ 28 , తెలుగు రాష్ట్రం న్యూస్



గడియారస్తంభం వద్ద ఉన్న జీవి షాపింగ్ మాల్ నిర్వాహకులు మున్సిపల్ రోడ్డును ఆక్రమించి పార్కింగ్ ఏర్పాటు చేయడం వల్ల నిత్యం తీవ్ర ట్రాఫిక్ అంతరాయం కలుగుతోందని, దీనికి కారణమైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని విముక్తి చిరుతల పార్టీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బొంతు రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సమస్య తీవ్రతను వివరిస్తూ జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు.

**ప్రజల ప్రధాన రహదారిపై జీవి మాల్ అక్రమ ఆక్రమణ:**

గడియారస్తంభం వద్ద మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు, ప్రజలు ప్రత్యామ్నాయంగా ఈ జీవి మాల్‌ను ఆనుకుని ఉన్న రోడ్డులోనే ఎక్కువగా సంచరిస్తుంటారు. అంతేకాకుండా, ఈ రోడ్డు ద్వారానే ప్రజలు వివిధ బ్యాంకులకు, పోలీస్ స్టేషన్‌కు, అలాగే ప్రధాన పోస్ట్ ఆఫీస్‌కు రాకపోకలు సాగిస్తుంటారు. అమలాపురం పట్టణం లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉండడం రోడ్డు లను వెడల్పు చేయాల్సింది పోయి ఉన్న రోడ్డు ను కూడా షాపింగ్ మాల్ నిర్వాహకులు ఆక్రమించుకున్నా మున్సిపల్ అధికారులు గాని ట్రాఫిక్ పోలీస్ వారు గాని పట్టించుకోవడం లేదు ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ మున్సిపల్ రోడ్డును జీవి మాల్ నిర్వాహకులు అక్రమంగా ఆక్రమించి, తమ మాల్ బైక్ పార్కింగ్‌గా మార్చేశారు. దీనితో పాటు స్థానిక వ్యాపారులు పోస్టుఆఫీస్ ఆనుకుని ఆక్రమించడం తో పోస్ట్ ఆఫీస్ కు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఈ ఆక్రమణల వల్ల పోస్ట్ ఆఫీస్ సేవలకే కాకుండా, బ్యాంకులకు, వెళ్లే ప్రజలకు తీవ్ర విఘాతం కలుగుతోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, అమలాపురం మున్సిపల్ కమిషనర్ వారికి తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జీవి మాల్ అక్రమ బైక్ పార్కింగ్‌ను, రోడ్డును ఆక్రమించిన పండ్ల దుకాణాలను శాశ్వతంగా తొలగించి, ప్రజల రాకపోకలకు సహకరించాలని బొంతు రమణ కలెక్టర్ కు పిర్యాదు చేశారు

## నులిపురుగుల మాత్రలు పంపిణీ కార్యక్రమం





ముమ్మిడివరం సెప్టెంబర్ 28 (తెలుగు రాష్ట్రం విలేఖరి)



జాతీయ నులిపురుగుల మాత్రల పంపిణీ పంపిణీ కార్యక్రమం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోగల రాజుపాలెం సచివాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీనివాసరావు గారు సందర్శించి లాంచనంగా మాత్రలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు నులిపురుగుల వలన పిల్లలలో కలిగే అనర్థాలను మాత్రల వలన ఉపయోగములను గూర్చి పిల్లలలో అవగాహన కల్పించారు తదుపరి పాఠశాల వాతావరణమును సందర్శించి పిల్లలు భోజనం చేసే హాలును వంట చేసే గదిని నిత్యవసర వస్తువులను భద్రపరిచే గదిని బాత్రూంలను డార్మెటరీని వాటర్ ట్యాంకులను పరిశీలించి పిల్లలకు దోమల గూర్చి వచ్చే వ్యాధులను తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశ్రమల పరిశుభ్రతను గూర్చి పిల్లలలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం పురస్కరించుకొని ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో గల ఏడు సచివాలయాలను సందర్శించుట జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి వెంట అమలాపురం సభ్యులకు రామారావు గారు అర్బన్ హెల్త్ సెంటర్ సూపర్వైజర్ బి సంపూర్ణ మలేరియా హెల్త్ అసిస్టెంట్ ఎం మీరా సాహెబ్ ఏఎన్ఎంలు మేరీ రమాబాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎ

## అమలాపురం చేపల మార్కెట్ భవనం ప్రారంభించిన ఆనందరావు

### 30 లక్షలతో నూతనంగా ఆధునీకరణ





అమలాపురం సెప్టెంబర్ 28 తెలుగు రాష్ట్రం న్యూస్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలో నూతనంగా నిర్మించిన భవనం అమలాపురం శాసనసభ్యులు ఆనందరావు సోమవారం నాడు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ అమలాపురం మున్సిపాలిటీ 26 వ వార్డు పరిధిలో ఉన్న చేపల మార్కెట్ ను మెప్మా విధులు 30 లక్షలతో నూతనంగా ఆధునికరించి ప్రారంభించడం జరిగిందని కూటమి ప్రభుత్వానికి అత్యంత ఆప్తులైన అగ్నికుల క్షత్రియ సోదరీ సోదరీమణులు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ చేపల మార్కెట్ ని నూతనంగా ఆధునికరించడం జరిగిందని అన్ని సౌకర్యాలతో ఈ మార్కెట్ తీర్చిదిద్దడం జరిగిందని ఆయన తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకారులపై ప్రత్యేకమైన ప్రేమ అభిమానాలు ఉన్నాయని వారి అభివృద్ధికి వ్యాపార పురోగతికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు రాబోయే రోజుల్లో అమలాపురం నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు

**గత పాలనలో ఎటువంటి అభివృద్ధి లేదు నాగిడి**

గతంలో మెట్ల సత్యనారాయణ రావు హయాంలో అమలాపురం మార్కెట్ అభివృద్ధి జరిగిందని మరల కూటమి ప్రభుత్వంలో ఆనందరావు హయంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలిపారు చేపల వ్యాపారం చేసుకునే మహిళలు మరుగుదొడ్లు లేక చాలా అవస్థలు పడే వారిని అన్ని సదుపాయాలతో నూతనంగా చేపల మార్కెట్ భవనం ప్రారంభించడం చాలా సంతోషదాయకమని అగ్నికుల క్షత్రియుల తరఫున ధన్యవాదాలు తెలిపారు చేపల మార్కెట్ అధ్యక్షుడు ధర్మాడి మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి గాని చేపల వర్తక వ్యాపారస్తులకు ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదని కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఆనందరావు నూతనంగా ఆధునికరించడం చాలా సంతోషంగా ఉందని అదే విధంగా ఎండి చేప వర్తకులకు, సుదూరాల వ్యాపారం నిమిత్తం వచ్చే మహిళలకు నివాసం ఉండేలా సౌకర్యం కల్పించాలని చేపల మార్కెట్ అధ్యక్షుడు ధర్మాడి చిన్న ఏడుకొండలు ఎమ్మెల్యే ఆనందరావు ని కోరారు ఈ కార్యక్రమంలో మత్స్యకార పెద్దలు నాగిడి నాగేశ్వరరావు, లంకె భీమరాజు, పోత బత్తుల ఆంజనేయులు, రేకాడికాసులయ్య, చేపల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు ధర్మాడి చిన్న ఏడుకొండలు, కొప్పిశెట్టి వెంకటరమణ వైస్ చైర్మన్, కొప్పాడి శ్రీనివాస్, సెక్రటరీ,





పోలేటి పుత్రయ్య కోశాధికారి, పాలపు చిన్న గంగరాజు అమలాపురం ఏరియా నెంబర్, వాతాడి నాగూర్ బట్లపాలెం నెంబర్, పోత బత్తుల శ్రీను అయినవిల్లి నెంబర్ అధిక సంఖ్యలో కూటమి నాయకులు చేపల మార్కెట్ వర్తక మహిళలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పట్టణంలోని 1, 29 వ వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆనందరావు



అమలాపురం సెప్టెంబర్ 28 తెలుగు రాష్ట్రం న్యూస్

అమలాపురం పురపాలక సంఘ పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు సోమవారం శంకుస్థాపనలు చేశారులి. ఈ కార్యక్రమాలలో భాగంగా 1వ వార్డు పద్మిని పేటలో రూ. 34.50 లక్షల అంచనా వ్యయంతో బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం 29వ వార్డు విద్యుత్ నగర్ మెయిన్ రోడ్డు లో రూ. 8.75 లక్షల వ్యయంతో నిర్మించే ఆర్.సి.సి కల్వర్టు పనులతో పాటు, రూ. 12.50 లక్షల వ్యయంతో విద్యుత్ నగర్ లోని పాత కోర్ట్ వద్ద నిర్మించనున్న సిసి డ్రైన్ నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ అమలాపురం పట్టణ రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా మౌలిక వసతుల కల్పనకు తమ కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు రహదారులు, కల్వర్టులు, డ్రైనేజీ వ్యవస్థలను ఆధునీకరిస్తున్నామని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులు, మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కొబ్బరి ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై ప్రణాళికల సిద్ధం

అమలాపురం సెప్టెంబర్ 28 తెలుగు రాష్ట్రం న్యూస్

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి ఆధారిత పరిశ్రమల కేంద్రం ఏర్పాటుపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి, ఉద్యాన శాఖ అధికారులతో కొబ్బరి ఆధారిత పరిశ్రమల ఉత్పత్తులకు అదనపు విలువ కల్పించడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం,పర్యావరణహిత పరిశ్రమలను ప్రోత్సహించడం, అంతర్జాతీయ మార్కెట్లలో స్థానిక ఉత్పత్తులకు విస్తృత అవకాశాలు కల్పించడం లక్ష్యంగా రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలోని వివిధ అంశాలను కొబ్బరి ఆధారిత పరిశ్రమల అభివృద్ధి, రైతులకు అదనపు ఆదాయం, ఉపాధి అవకాశాల కల్పన, వ్యర్థాల పునర్వినియోగం, పర్యాటక అభివృద్ధి, ఎగుమతుల విస్తరణకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. కోనసీమ బాల్ కొప్రాకు జీఐ ట్యాగ్ సాధించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కోనసీమ బాల్ కొప్రాకు భౌగోళిక గుర్తింపు జీఐ ట్యాగ్ సాధించే దిశగా పటిష్టమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కొబ్బరి వ్యర్థాల పునర్వినియోగానికి పర్యావరణహిత సాంకేతికత ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రస్తుతం పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాని కొబ్బరి వ్యర్థాలను సుమారు 60 నుంచి 70 శాతం వరకు సమర్థవంతంగా పునర్వినియోగించుకునే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పీచు, చిప్పల నుంచి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించాలని, 'కల్పవృక్ష' నెట్-జీరో కార్బన్ సింక్ ఇండస్ట్రియల్ కారిడార్ భావనను ప్రాజెక్టులో పొందుపరచాలని సూచించారు. అంబాజీపేట ప్రాంతంలో కొబ్బరి తోటల ప్రత్యేకతలు, సాగు విధానాలు, కొబ్బరి ఉత్పత్తుల తయారీ ప్రక్రియలను పర్యాటకులకు పరిచయం చేసేలా 'కోకో గార్డెన్స్' కాన్సెప్ట్‌ను అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. ఊటీ టీ గార్డెన్స్ తరహాలో కొబ్బరి తోటలను పర్యాటక ఆకర్షణ కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గోదావరి హెరిటేజ్ అగ్రి-టూరిజం సర్క్యూట్‌తో అనుసంధానం చేయడం ద్వారా వ్యవసాయ పర్యాటకానికి ప్రోత్సాహం లభించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. కొబ్బరి పీచు నుంచి తయారయ్యే కోకోపీట్ బ్లాక్‌లకు అంతర్జాతీయ మార్కెట్లలో ఉన్న డిమాండ్‌ను అందిపుచ్చుకునేలా స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. యూరప్, పశ్చిమాసియా ప్రాంతాల్లో ముఖ్యంగా దుబాయ్ వంటి మార్కెట్లలో పీట్ మాస్‌కు ప్రత్యామ్నాయంగా కోకోపీట్ బ్లాక్‌ల వినియోగానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. ఉద్యాన పరిశోధనా కేంద్రం భాగస్వామ్యంతో ఆధునిక సాంకేతికతతో ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ తెలియజేశారు. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, అంబాజీపేట ఉద్యాన పరిశోధనా కేంద్రం హెచ్‌ఆర్ఎస్ భాగస్వామ్యంతో పరిశోధన, శిక్షణ, నూతన ఆవిష్కరణలకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కొబ్బరి ఆధారిత ఉత్పత్తుల తయారీకి అవసరమైన నూతన సాంకేతికతను అభివృద్ధి చేసేందుకు ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. అలాగే కొబ్బరి ఒలిచే ప్రక్రియలో ఆధునిక యంత్రాల వినియోగం, సోలార్ డీ-హస్కింగ్ యంత్రాల ఆధునీకరణపై దృష్టి సారించాలని తెలిపారు. హెచ్‌ఆర్ఎస్ ప్రాంగణంలో అందుబాటులో ఉన్న భూమిని గుర్తించి, అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశోధన, పరిశ్రమల భాగస్వామ్యానికి అనుగుణంగా తగిన ప్రణాళిక రూపొందించాలని స్పష్టం చేశారు. కొబ్బరి, కాయర్ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి సంబంధించి అన్ని అంశాలను సమన్వయం చేస్తూ సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రాజెక్టులో ప్రతిపాదించిన సాంకేతిక అంశాలకు సంబంధించిన ఫొటోలు, వీడియో లింకులు, పూర్తి గణాంకాలు, పరిశోధన వివరాలు, మార్కెట్ అవకాశాలను పొందుపరచాలని తెలిపారు. స్థానికంగా లభించే కొబ్బరి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీని విస్తరించడం, అంతర్జాతీయ మార్కెట్లలో కోనసీమ ఉత్పత్తులకు గుర్తింపు తీసుకురావడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, అవసరమైన సమాచారాన్ని సేకరించి, సమగ్ర ప్రతిపాదనలతో తుది ప్రాజెక్టు నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి సమర్పిస్తామని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు.ఈ సమావేశంలో ఉద్యాన శాఖ జెడి. బీవీ రమణ, ఉద్యాన శాఖ అధికారి ఎం దిలీప్ కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు






## నులిపురుగుల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి...

అమలాపురం సెప్టెంబర్ 28 తెలుగు రాష్ట్రం న్యూస్

పిల్లలు, కౌమారదశలో ఉన్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నులిపురుగుల నివారణపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్ కుమార్ సూచించారు. సోమవారం అమలాపురం అర్బన్ రవణం వీధి వద్ద సుభాష్ చంద్రబోస్ మున్సిపల్ మోడల్ స్కూల్ నందు నిర్వహించిన జాతీయ నులిపురుగుల ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేగుల్లో ఏర్పడే నులిపురుగుల సంక్రమణ వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, బలహీనత, ఎదుగుదలలో జాప్యం, ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని సూచించారు.భోజనం చేసే ముందు, మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని కలెక్టర్ సూచించారు. గోళ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా,



చిన్నగా ఉంచుకోవాలని, శుభ్రమైన నీటినే తాగాలని తెలిపారు. పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగిన తరువాతే వినియోగించాలని సూచించారు.పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన భవిష్యత్తుబయటకు వెళ్లేటప్పుడు పాదరక్షలు ధరించే అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు.నులిపురుగుల నివారణ మందులపై అవగాహన కల్పించాలిప్రభుత్వం నిర్వహించే నులిపురుగుల నివారణ కార్యక్రమాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చురుకుగా భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో ఆరోగ్య విద్యకు ప్రాధాన్యంవిద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించడం కూడా పాఠశాలల బాధ్యతలో ముఖ్యమైన భాగమని కలెక్టర్ అన్నారు. నులిపురుగుల నివారణ, చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, సురక్షితమైన తాగునీరు, పారిశుధ్యంపై విద్యార్థులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారుఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. మహబూబ్ బాషా, జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి జి మమ్మీ , జిల్లా మెడికల్ ఆఫీసర్ ఎం సుమలత, డివైఈవో కిషోర్, చైల్డ్ కేర్ వెల్ఫేర్ సభ్యులు కే నాగమణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై తక్షణ చర్యలు

## పీజీఆర్ఎస్‌లో 25 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ



**రాజమహేంద్రవరం, సెప్టెంబరు 28: (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఐపీఎస్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను చట్ట పరిధిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించి న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పాటిల్ దేవరాజ్ మనీష్, ఐపీఎస్ పాల్గొని పలు పిటిషన్లను పరిశీలించారు. బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నేటి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి మొత్తం 25 ఫిర్యాదులు అందినట్లు పోలీసు అధికారులు తెలిపారు. వీటిలో సివిల్ వివాదాలు, కుటుంబ సమస్యలు, చీటింగ్ కేసులు, కొట్లాటలకు సంబంధించిన ఫిర్యాదులతో పాటు ఇతర సమస్యలకు సంబంధించిన అర్జీలు ఉన్నాయని వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలను పోలీస్ అధికారుల దృష్టికి నేరుగా తీసుకురావడానికి పీజీఆర్ఎస్ వేదికను వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

# ఘనంగా ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు

## 2 వేల మందికి అన్నప్రసాద వితరణ



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 28: (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)**

రాజమహేంద్రవరం లుదరగిరి గోడ పక్కన ఉన్న ఆర్అండ్‌బీ వర్క్‌షాప్ వాంబే గృహాల వద్ద రాజమండ్రి పల్లీల యూత్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి మహోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ముగింపు సందర్భంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్ డా. టి.కె. విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. సుమారు 2 వేల మందికి అన్నప్రసాదం అందించారు. ఈ సందర్భంగా టి.కె. విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గణపతి నవరాత్రి ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా గణపతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, ఉత్సవాల నిర్వహణకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగిడి రాజు, చింత నూకరాజు, మతాడి వెంకన్న, నాగిని గోవిందు, ఉడిపి సత్తిబాబు, సంఘ పెద్దలు మల్లాడి సూర్యారావు, పల్లీల శ్రీను, నాగిడి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## బంజారా బజరంగి భేరి ఆధ్వర్యంలో

# విప్లవ వీరుడు భగత్ సింగ్ జన్మదిన వేడుకలు



**టి నరసాపురం, సెప్టెంబర్ 28 ( తెలుగు రాష్ట్రం విలేఖరి )**

బంజారా భజరంగి బేరి కమిటీ ఆధ్వర్యంలో కృష్ణాపురం తండాలో, విప్లవ వీరుడు భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . పలువురు సంఘ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళు లు అర్పించి, ఇంక్వి లాబ్ జిందాబాద్. భారత మాత కి జై అని నినాదాలు చేశారు. మండల కార్మిక విభాగం కో కన్వీనర్ లావుడియా దుర్గారావు నాయక్ మాట్లాడుతూ మన భారతదేశ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు భగత్ సింగ్ సెప్టెంబర్, 28,1907న జన్మించిన భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన పిన్న, వయస్కుడైన యోధుడు బాల్యం నుండి దేశభక్తి చిన్నతనంలోనే దేశంపై బ్రిటిష్ వారి అణచి వైఖరిని చూసి చలించి పోయారు , దేశానికి స్వాతంత్ర్యం సాధించడమే తన జీవిత ధ్యేయంగా ఎంచుకున్నారు అని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి, భూక్యా వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ విప్లవ మార్గం దేశ యువతలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించడానికి ఆయన నౌజవన్ భారత సభను స్థాపించారు. హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ ను, పునరుద్ధరించి దేశం కోసం పోరాడారు. తెగింపు మరియు ధైర్యం సెంట్రల్, లేజీ స్లేటివ్ అసెంబ్లీలో బాంబు పేల్చి దేశం దృష్టిని, స్వాతంత్ర్యం పోరాటం వైపునకు తిప్పారు, పారిపోయే ప్రయత్నం చేయకుండా భారతీయుల గొంతుకను వినిపించడానికి అక్కడే అరెస్టయ్యారు, అని అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా మండల కన్వీనర్ లావుడియా నాగేంద్ర నాయక్, మాట్లాడుతూ, అమరత్వం, మార్చి, 23,1931న. బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు సుఖదేవ్. రాజ్ గురులతో కలిసి ఉరి శిక్ష అమలు చేసింది. అయితే మరణాన్ని, చూసి భయపడకుండా చిరునవ్వుతో, ఉరి కొయ్యకు, నడిచారు. భగత్ సింగ్ మనకు కేవలం ఒక వ్యక్తి కాదు. అదొక ధైర్యం, ఒక అగ్నిపర్వతం మని ఆయన ఆశయాలను, స్ఫూర్తిగా తీసుకొని. దేశ అభివృద్ధికి సమాజ శ్రేయసుకు మన వంతు కృషి చేద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. మండల రైతు విభాగం కన్వీనర్. భూక్యా విష్ణు.నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షులు జరబల చందానాయక్, జరబల రామకోటి నాయక్ లావుడియా శ్రీను నాయక్, లావుడియా, బుజ్జి నాయక్, ధరావత్ శ్రీను నాయక్., తదితరులు పాల్గొన్నారు

# 561 మంది లబ్ధిదారులకు రూ.3.27 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 28 (తెలుగురాష్ట్రం విలేకరి):**



జగ్గయ్యపేట నియోజకవర్గంలో అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స, శస్త్రచికిత్సలు చేయించుకున్న 561 మంది లబ్ధిదారులకు రూ.3,27,47,297 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ కలిసి పంపిణీ చేశారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఉక్కుకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి లబ్ధిదారులు హాజరయ్యారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఒకేసారి 561 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జగ్గయ్యపేటలో తొలిసారిగా జరిగిందని నాయకులు తెలిపారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందడంతో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్పందించి, తన సిఫార్సు లేఖలతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తులు చేయించారు. అనంతరం మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలోని అనేక కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నామని నాయకులు తెలిపారు. ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వెళ్లేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా కూడా సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ముత్యాల లిఫ్ట్ స్కీమ్, జగ్గయ్యపేట--కోదాడ రహదారి తదితర అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం చిన్నబాబు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సకాలంలో ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, రాష్ట్ర ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## చింతూరు కేంద్రంగా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్

# కోర్టు ఏర్పాటు చేయాలి

## ఆదివాసి సంక్షేమ పరిషత్ (3898/90)డిమాండ్

**కూనవరం సెప్టెంబర్ 28 ( తెలుగు రాష్ట్రం విలేఖరి )**



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంగా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ (3898/90) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని, గౌరవ హైకోర్టును కోరింది. పాయం లక్ష్మణ్ మాట్లాడుతూ. చింతూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో 6 పోలీస్ స్టేషన్లు, 2 పోలీస్ అవుట్ పోస్టులు ఉన్నాయి. ఈ డివిజన్ సుమారు 200 కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. ప్రతి సంవత్సరం ఈ ప్రాంతంలో సుమారు 200 నుంచి 300 వరకు క్రిమినల్ కేసులు నమోదవుతున్నాయి.

**ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు**

ఈ కేసులకు సంబంధించిన నిందితులు, సాక్షులు ప్రతి వాయిదాకు సుమారు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఘాట్ రోడ్డు మార్గం ద్వారా రంపచోడవరం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు వెళ్లాల్సి వస్తోంది.దీంతో గిరిజన ప్రజలపై తీవ్ర ప్రయాణ భారం, ఆర్థిక భారం పడుతోంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దూర ప్రాంతాల్లో నివసించే ప్రజలు ప్రతి వాయిదాకు కోర్టుకు హాజరు కావడం ఎంతో కష్టంగా మారుతోంది.

**ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉందని డిమాండ్**

పూర్వపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జీవో నెంబర్ .406, హోమ్ ( కోర్ట్ ఏ ), 27 మే1990 ప్రకారం 4--5 పోలీస్ సషన్లకు ఒక ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేసినట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ పేర్కొంది. అదేవిధంగా, జీవో ఆర్టీ నెంబర్ .353, తేదీ 15 ఏప్రిల్ 2020 ద్వారా ఈ విధానాన్ని క్రమబద్ధీకరించినట్లు తెలిపింది. ఈ నిబంధనల ప్రకారం చింతూరు రెవెన్యూ డివిజన్‌కు కోర్టు ఏర్పాటుకు అర్హత ఉందని ఆదివాసి సంక్షేమ పరిషత్ పేర్కొంది. కొత్తగా ఏర్పడిన చింతూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో కోర్టు లేకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు న్యాయ సేవలను పొందేందుకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపింది.

**వెంటనే కోర్టు ఏర్పాటు చేయాలి**

ప్రజల అవసరాలను, ముఖ్యంగా గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారి ప్రయాణ భారం, ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు చింతూరు కేంద్రంగా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును వెంటనే ఏర్పాటు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ప్రభుత్వాన్ని, గౌరవ హైకోర్టును కోరింది. ఈ కార్యక్రమంలో కారం రవి అధ్యక్షులతో జరిగింది. ఈ కార్యక్రమంలో కారం రవి ( డివిజన్ కన్వీనర్) పాయం లక్ష్మణ్( జిల్లా కన్వీనర్) కూరసం రమేష్, ఉయిక రత్తయ్య, తూర్రం వెంటక నారాయణ, మడకం సుబ్బారావు, కుంజా రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30 నిర్వహించాల్సిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రద్దు

**కూనవరంసెప్టెంబర్ 28 ( తెలుగు రాష్ట్రం విలేఖరి )**




సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ( ఐ టి డి ఏ ) కార్యాలయంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమంలో భాగంగా, 30. సెప్టెంబర్.2026 (బుధవారం) నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమం ఎన్నికల పరిశీలకుల పర్యటన మరియు రంపచోడవరంలో నిర్వహించనున్న ప్రత్యేక సమావేశం కారణంగా పరిపాలనా కారణాల దృష్ట్యా రద్దు చేయబడింది. ఈ నేపథ్యంలో, ప్రజలు, ఫిర్యాదుదారులు మరియు సంబంధిత వర్గాలు 30 సెప్టెంబర్.2026 ఐ టి డి ఏ చింతూరు కార్యాలయంలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడదని గమనించగలరు. కావున, ఆ రోజున ప్రజా ఫిర్యాదుల సమర్పణ మరియు పరిష్కారం నిమిత్తం ఐ టి డి ఏ కార్యాలయానికి హాజరు కావద్దని తెలియజేయడమైనది. అదేవిధంగా, తదుపరి పి జి ఆర్ ఎస్ కార్యక్రమం 07 అక్టోబర్2026 (బుధవారం) ఉదయం 10.00 గంటలకు ఐ టి డి ఏ , చింతూరు కార్యాలయంలో యథావిధిగా నిర్వహించబడుతుందని తెలియజేయడమైనది. ప్రజలు మరియు ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులు, వినతులను సమర్పించేందుకు నిర్ణీత తేదీ మరియు సమయానికి హాజరు కావచ్చు. కావున, ప్రజలు, ఫిర్యాదుదారులు మరియు సంబంధిత వర్గాలు పై విషయాన్ని గమనించి, సహకరించవలసిందిగా కోరారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి..

# మహిళలను గౌరవించాలి.. రోడ్డు భద్రత పాటించాలి

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 28 (తెలుగురాష్ట్రం విలేకరి):**



మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల భద్రత, రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు జగ్గయ్యపేట పోలీసుల ఆధ్వర్యంలో త్రిశూల వ్యూహం కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని కోదాడ రోడ్డులో సత్య ఎలక్ట్రానిక్స్ పైన ఉన్న గ్రాండ్ వధూవర్ ఫంక్షన్ హాల్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తుకు కీలకమని, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, డ్రగ్స్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మహిళలు, బాలికల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మహిళలను గౌరవించే సంస్కృతిని పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థినులు తమకు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్ వినియోగించకూడదని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ నిర్మూలన, మహిళల భద్రత, రోడ్డు భద్రత అనే మూడు ప్రధాన అంశాలపై యువతలో అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. సురక్షిత సమాజ నిర్మాణంలో పోలీసులతో పాటు ప్రజలు, విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాళీపట్నంలో అభివృద్ధి పనులకు ఘనంగా శంకుస్థాపన





**మొగల్తూరు సెప్టెంబర్ 28 (తెలుగు రాష్ట్రం):**

మొగల్తూరు మండలం కాళీపట్నం వెస్ట్ పంచాయతీ పరిధిలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు, అలాగే గొల్లపాలెం రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ , మాజీ శాసన మండలి చైర్మన్, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, రాష్ట్ర మైనారిటీ సలహాదారులు ఎం.ఏ. షరీఫ్ , నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు కలిసి నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు గొల్లపాలెం రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రూ.1.93 కోట్ల అంచనా వ్యయంతో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం, అలాగే రూ.1.78 కోట్ల అంచనా వ్యయంతో గొల్లపాలెం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయని, గొల్లపాలెం రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కలుగుతుందని స్థానికులు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, వైద్య సదుపాయాలు, రహదారి సౌకర్యాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కవురు సావిత్రి ఆదినారాయణ, మాజీ సర్పంచ్ జోగి రాధాకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, గుబ్బల నాగరాజు, కొల్లాటి గోపి, ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శంఖవరం గ్రామానికి బైపాస్ రోడ్డు నిర్మించండి..

## గ్రామ అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో రిలే దీక్షలు...

## పాల్గొన్న గొంప శివకుమార్ యాదవ్

**శంఖవరం; సెప్టెంబర్ 28 (మీ వార్త విలేకరి)**




శంకవరం గ్రామం మీదుగా బైపాస్ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా గ్రామ అభివృద్ధి సేవా సంఘం సభ్యులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.శంఖవరం సేవా సంఘం కమిటీ వారు చేసే ఈ రిలే నిరహదీక్ష లో బీసీవై పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కన్వీనర్ గొంప శివకుమార్ యాదవ్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ట్రాఫిక్ సమస్యలు ప్రమాదాలు తలెత్తకుండా బైపాస్ రోడ్డు నిర్మించాలి అనే ఆలోచన ఎంతో విశిష్టమైనదని, ఈ రోడ్డు నిర్మిస్తే శంకవరం గ్రామానికి ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అంతేకాకుండా ట్రాన్స్పోర్ట్ వేగవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ సేవా సంఘం కమిటీ వారు రాయవరం ఎక్స్ సర్పంచ్ దేవర శ్రీను , మైదాన రఘు , గొంప లోవరాజు , శివ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్కూల్ గేమ్స్ నూతన సెక్రెటరీగా పి రవీంద్రబాబు

## ఎంపీ బాలేసౌరి కి సత్కారం

**మచిలీపట్నం,,సెప్టెంబర్ 28(తెలుగు రాష్ట్రం ప్రతినిధి)**



కృష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ నూతన సెక్రెటరీ గా ఎంపిక కాబడిన పి రవీంద్రబాబు ఎస్ ఏ పి ఈ జెడ్పిహెచ్ఎస్ లంకపల్లి , ఎంపీ బాలసౌరి ని మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ కార్యక్రమంలో టి అజయ్ కుమార్ ఎస్ఏపీఈ జెడ్పిహెచ్ఎస్ గుండు పాలెం. సిహెచ్ బాబురావు ఎస్ఏపీఈ జడ్.పి.హెచ్.ఎస్ చిన్నాపురం. ఎన్.వి.ఆర్ భాష్యం ఎస్ఏపీఈ జడ్.పి.హెచ్.ఎస్ మల్లవోలు మరియు ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సేవా సంకల్ప్ అభియాన్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**అడ్డతీగల, సెప్టెంబర్ 28.(తెలుగురాష్ట్ర0 విలేకరి)**



6వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉన్న అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ జూనియర్ కళాశాల నుండి 95 మంది విద్యార్థులు పాల్గొన్నారు. చిత్రలేఖన పోటీ, భారతదేశంలోని 25 కోట్ల మంది పిల్లల కలలు, 25 సంవత్సరాల ప్రజాసేవ మరియు ప్రభుత్వ సంక్షేమ/అభివృద్ధి కార్యక్రమాలు వికసిత్ భారత్ మరియు 2047 దృష్టికోణం అంశాలు తో పాటు పాఠశాల స్థాయి పోటీలు 23 మరియు 24 సెప్టెంబర్ 2026 తేదీలలో నిర్వహించారు మండల స్థాయిలో 5 విభాగాలలో ప్రతి విభాగం నుండి ఉత్తమ 3 మంది చొప్పున మొత్తం 15 మంది విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు . జిల్లా పరిషత్ అడ్డతీగల ఆశ్రమ హై స్కూల్ బాలురు అడ్డతీగల రెసిడెన్షియల్ స్కూల్ అడ్డతీగల ఆశ్రమ హై స్కూల్ బాలికలు విద్యార్థులు ఎంపిక కాబడ్డారు. రాష్ట్ర ష్ట్ర స్థాయి పోటీలు 9 నవంబర్ 2026 లో అమరావతిలో నిర్వహించబడతాయి. అని మండల విద్యాశాఖ అధికారి 2 శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి వెంకటలక్ష్మి, జి హెచ్ ఎం ఎం ఆనందబాబు ఉపాధ్యాయులు పి మంగరాజు, ఎస్ జగ్గారావు, కే రాంబాబు, బి రమణ సి ఆర్ పి తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ జీవితాన్ని

# నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**చింతలపూడి సెప్టెంబర్ 28 ( తెలుగు రాష్ట్రం విలేకరి )**



అఖిలభారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) ఏలూరు జిల్లా కన్వీనర్ తోర్లపాటి రాజు అఖిల భారత యువజన సమైక్య విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ఈరోజు చింతలపూడి స్థానిక కళాశాల శ్రీవిద్య డిగ్రీ కాలేజీ నందు భగత్ సింగ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది.ఏఐవైఎఫ్ ఏలూరు జిల్లా కన్వీనర్ తొర్లపాటి రాజు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్‌సింగ్ యువతకు స్ఫూర్తిగా నిలిచిన విప్లవకారుడని అన్నారు. చిన్న వయసులోనే బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాటంలోకి అడుగుపెట్టిన భగత్‌సింగ్, తన సహచరులతో కలిసి యువతలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించేందుకు కృషి చేశారని గుర్తుచేశారు.1928లో లాలా లజపతిరాయ్‌పై జరిగిన లాఠీ దాడికి నిరసనగా భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత తీవ్రతరం చేశారు. 1929లో భగత్‌సింగ్, బటుకేశ్వర్ దత్‌లు కేంద్ర శాసనసభలో బాంబులు విసిరి, అనంతరం అరెస్టై తమ ఆలోచనలను ప్రజల ముందుకు తీసుకెళ్లారు. “ఇంక్విలాబ్ జిందాబాద్” నినాదంతో యువతలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించారు. 1931 మార్చి 23న భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు ఉరి శిక్షకు గురై అమరులయ్యారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా చేపట్టిన “యూత్ ఫర్ డెమోక్రసీ” కార్యక్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు ఓటు హక్కు పరిరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.ఓటర్ల జాబితాల ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా పారదర్శకత పాటించాలని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు ఉండేలా చూడాలని కోరారు. ఓటు హక్కును బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రశ్నించాలని యువతకు పిలుపునిచ్చారు.దేశంలో స్వేచ్ఛ, లౌకికత, ప్రజాస్వామిక విలువలు, మత సామరస్యాన్ని కాపాడేందుకు రాజ్యాంగ స్ఫూర్తితో యువత ముందుకు రావాలని అన్నారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ విద్యా డిగ్రీ కళాశాల ఇంచార్జ్ జి దివ్య గారు ఏఎస్ఎఫ్ నాయకులు శివమణి నవీన్ రమణ రాజు వంశి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసిన డాక్టర్ తులసి నవీన

**పాయకరావుపేట, తెలుగు రాష్ట్రం ప్రతినిధి,సెప్టెంబరు 28 :**



మండలంలోని శ్రీరాంపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ పాఠశాల విద్యార్థులకు నేషనల్ డీవార్మింగ్ డే ప్రోగ్రాంలో భాగంగా డాక్టర్ తులసి నవీన నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసి నవీన మాట్లాడుతూ ఏడాది నుంచి పంతొమ్మిది సంవత్సరాలు వయస్సు గల విద్యార్థినీ, విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఆల్బెండజోల్ టాబ్లెట్ వేసుకోవడం వలన విద్యార్థుల్లో రక్తహీనత తగ్గుతుందని, విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడి చదువుపై శ్రద్ధ పెరుగుతుందని తెలిపారు. విద్యార్థుల మెదడు చురుకుగా పనిచేస్తుందన్నారు. నులిపురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు డాక్టర్ తులసి నవీన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎన్.ఎం వెంకటలక్ష్మి, ఆశ కార్యకర్తలు కుమారి, చిట్టి లక్ష్మి, నీలు, అంగన్ వాడీ వర్కర్లు ఎర్రయమ్మ, నాగరత్నం, సీత రత్నం, నాగమణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డీఆర్ఎస్ పెట్టిన చిచ్చు..

## మైదానంలోనే పొట్టుపొట్టుగా తిట్టుకున్న ప్లేయర్లు..!

దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా, వికెట్‌కీపర్ క్వింటన్ డీకాక్ మధ్య జరిగిన ఓ ఆసక్తికర సన్నివేశం కెమెరాలో చిక్కింది. ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో డీఆర్ఎస్ సమీక్ష సందర్భంగా ఇద్దరి మధ్య వాగ్వాదం కనిపించింది. సహచరులు నవ్వుతూ చూడటం ఈ ఘటనను మరింత ఆసక్తికరంగా మార్చింది.



ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో దక్షిణాఫ్రికా 32 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. డేవిడ్ మిల్లర్, టెంబా బవుమా శతకాలతో ఆ జట్టు 365/9 భారీ స్కోరు చేసింది. మిల్లర్ 93 బంతుల్లో 142 పరుగులతో విధ్వంసక ఇన్నింగ్స్ ఆడగా, బవుమా 103 పరుగులు చేశాడు. లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా 333 పరుగులకే ఆలౌటైంది. మ్యాచ్‌లో ఫలితం దక్షిణాఫ్రికాకు అనుకూలంగా ఉన్నప్పటికీ, 48వ ఓవర్లో జరిగిన ఓ ఘటన ప్రత్యేకంగా చర్చనీయాంశమైంది. జేవియర్ బార్ట్‌లెట్‌కు సంబంధించిన డీఆర్ఎస్ సమీక్ష సందర్భంగా బవుమా, వికెట్‌కీపర్ క్వింటన్ డీకాక్ మధ్య మాటల తూటాలు జరిగినట్లు కనిపించింది. బవుమా ఏదో విషయాన్ని గట్టిగా చెప్పగా, డీకాక్ కూడా అసంతృప్తిగా స్పందించాడు. ఈ సన్నివేశాన్ని మార్కో యాన్సెన్, డేవిడ్ మిల్లర్ నవ్వుతూ గమనించారు.

ఈ ఘటన మ్యాచ్ 48వ ఓవర్లో చోటుచేసుకుంది. బార్ట్‌లెట్ విషయంలో దక్షిణాఫ్రికా డీఆర్ఎస్ కోరిన సమయంలో బవుమా డీకాక్ వైపు తిరిగి ఏదో చెప్పాడు. అతడి హావభావాలు కాస్త తీవ్రంగా కనిపించాయి. డీకాక్ స్పందించిన తీరు కూడా అసంతృప్తిని సూచించింది. ఇద్దరి మధ్య ఏ అంశంపై మాటలు జరిగాయనే దానిపై మాత్రం స్పష్టమైన వివరాలు లేవు.

మైదానంలో జరిగిన ఈ చిన్న సన్నివేశం పక్కన పెడితే, మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఆధిపత్యం స్పష్టంగా కనిపించింది. బవుమా, మిల్లర్ కలిసి 156 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. మిల్లర్ తన ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు, 9 సిక్సర్లు బాదాడు. బవుమా 10 ఫోర్లు, 2 సిక్సర్లతో సెంచరీ పూర్తి చేశాడు.

లక్ష్య ఛేదనలో మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్ ఆస్ట్రేలియాకు బలమైన ఆరంభం ఇచ్చారు. ఇద్దరూ తొలి వికెట్‌కు 130 పరుగులు జోడించారు. మార్ష్ 84, హెడ్ 84 పరుగులు చేశారు. ఆ తరువాత దక్షిణాఫ్రికా స్పిన్నర్లను ఎదుర్కోవడంలో ఆస్ట్రేలియా ఇబ్బంది పడింది. కేశవ్ మహరాజ్ 2/54, మార్క్రమ్ 1/55తో ప్రభావం చూపారు.

జేవియర్ బార్ట్‌లెట్ 28 బంతుల్లో 50 పరుగులతో చివర్లో పోరాడాడు. దీంతో ఓటమి తేడా కొంత తగ్గింది. మూడో స్పిన్నర్ బ్జోర్న్ ఫోర్టుయిన్ చివరి ఓవర్లో 19 పరుగులు ఇచ్చాడు. ఈ విజయం ద్వారా దక్షిణాఫ్రికా సిరీస్‌ను సొంతం చేసుకుంది. 2014 తరువాత ఆస్ట్రేలియాతో జరిగిన 6 ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లలో ఒక్కదానిలోనూ ఆస్ట్రేలియా విజయం సాధించలేదు. సిరీస్‌లో చివరి మ్యాచ్ బుధవారం జరగనుంది. ఆస్ట్రేలియా ఇప్పుడు కనీసం ఓదార్పు విజయంతో పర్యటన ముగించాలని చూస్తోంది.

# ఆసియా గేమ్స్ ఫైనల్ వర్షంతో రద్దైతే.. గోల్డ్ మెడల్ ఎవరికి..?

ఆసియా గేమ్స్ 2026 పురుషుల క్రికెట్‌లో వర్షం కారణంగా క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు రద్దవుతున్నాయి. భారత క్రికెట్ జట్టు, పాకిస్థాన్ క్రికెట్ జట్టు తమ తమ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు ఆడకుండానే సెమీఫైనల్‌కు చేరాయి. అంతర్జాతీయ క్రికెట్ మండలి ర్యాంకింగ్ ఆధారంగా ఇచ్చిన సీడింగ్ ఇక్కడ కీలకంగా మారింది. మెరుగైన సీడింగ్ ఉన్న జట్టుకు తదుపరి దశకు వెళ్లే అవకాశం లభిస్తోంది. దీంతో సెమీఫైనల్‌లోనూ వర్షం ప్రభావం కనిపిస్తే ఇదే విధానం అమలవుతుంది. భారత జట్టు సీడింగ్ మెరుగ్గా ఉండటంతో ఫైనల్‌కు చేరే అవకాశం ఈ నిబంధనలో ఉంది. ఇప్పుడు అందరి దృష్టి టైటిల్ మ్యాచ్‌పై పడింది. ఫైనల్ కూడా వర్షం కారణంగా రద్దైతే గోల్డ్ మెడల్ ఎవరికి దక్కుతుందనే ప్రశ్నకు ఈసారి కొత్త నిబంధన సమాధానం ఇస్తోంది.




ఈసారి ఆసియా గేమ్స్‌లో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లకు నేరుగా క్వార్టర్ ఫైనల్ బెర్తులు లభించాయి. ఇతర జట్లు గ్రూప్ దశ మ్యాచ్‌లు ఆడి తదుపరి రౌండ్‌కు వచ్చాయి. క్వార్టర్ ఫైనల్ ప్రారంభమైన వెంటనే వర్షం సమస్యగా మారింది.

సెప్టెంబర్ 28న భారత్, పాకిస్థాన్ ఆడాల్సిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు వర్షం వల్ల పూర్తిగా రద్దయ్యాయి. ఇక్కడ సీడింగ్ నిబంధన అమలైంది. ప్రత్యర్థి జట్ల కంటే మెరుగైన సీడింగ్ కలిగిన భారత్, పాకిస్థాన్ తదుపరి దశకు వెళ్లాయి. మిగిలిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌ల విషయంలోనూ ఇదే విధానం వర్తించే అవకాశం ఉంది.

సెమీఫైనల్‌లో కూడా మ్యాచ్ రద్దయ్యే పరిస్థితి వస్తే సీడింగ్ ఆధారంగా నిర్ణయం తీసుకునే నిబంధన ఉంది. భారత జట్టు సీడింగ్ మిగతా జట్ల కంటే మెరుగ్గా ఉంది. దీంతో ఫైనల్ బెర్త్ విషయంలో ఆ నిబంధన ప్రాధాన్యం సంతరించుకుంది. ఫైనల్ విషయంలో మాత్రం ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంటుంది. గత ఆసియా గేమ్స్‌లో భారత్, అఫ్గానిస్థాన్ మధ్య టైటిల్ మ్యాచ్ వర్షం కారణంగా జరగలేదు. అప్పట్లో మెరుగైన సీడింగ్ కారణంగా భారత్‌కు గోల్డ్ మెడల్ లభించింది. ఆ నిర్ణయంపై విమర్శలు రావడంతో ఈసారి నిబంధనను మార్చారు. కొత్త విధానం అంతర్జాతీయ క్రికెట్ మండలి నిబంధనలకు అనుగుణంగా ఉండేలా రూపొందించారు. ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దైతే, ఈసారి రెండు జట్లకూ గోల్డ్ మెడల్ ఇవ్వనున్నారు. అంటే టైటిల్ పోరులో వర్షం పూర్తిగా అడ్డంకిగా మారితే ఒక్క జట్టును విజేతగా ప్రకటించే పరిస్థితి ఉండదు.

# క్రిస్ గేల్ రికార్డు బ్రేక్ చేసిన హిట్ మ్యాన్.. ప్రపంచంలో నంబర్ 1 బ్యాటర్‌గా రోహిత్

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ జట్లన్నీ రాబోయే 2027 వన్డే వరల్డ్ కప్ సన్నాహాలలో నిమగ్నమయ్యాయి. భారత మేనేజ్‌మెంట్ కూడా పటిష్టమైన జట్టును సిద్ధం చేసే పనిలో ఉంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నేతృత్వంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ లాంటి సీనియర్ ఆటగాళ్ళు జట్టుకు మరింత బలాన్ని చేకూరుస్తున్నారు. అయితే క్రికెట్ ప్రపంచంలో ప్రతి వరల్డ్ కప్ టోర్నమెంట్‌లోనూ కొత్త రికార్డులు పుట్టుకొస్తుంటాయి, కొన్ని పాత రికార్డులు కనుమరుగవుతుంటాయి. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఎన్నో రికార్డుల రారాజుగా నిలిచినప్పటికీ, కొన్ని ప్రత్యేక రికార్డులతో ఆయనకు ఎలాంటి సంబంధం లేదు. అలాంటి అగ్రగామి రికార్డులలో 'వరల్డ్ కప్‌లో అత్యధిక సిక్సర్లు' బాదిన ఘనత ఒకటి. ఈ రికార్డు సాధించిన ఆటగాళ్ల వివరాలు చూద్దాం.

### అగ్రస్థానంలో రోహిత్ శర్మ

వన్డే ప్రపంచ కప్ ఐదు దశాబ్దాల చరిత్రలో మరే ఇతర బ్యాటర్ సాధించని అరుదైన మైలురాయిని మన హిట్ మ్యాన్ రోహిత్ శర్మ అందుకున్నారు. ఇప్పటివరకు 28 ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్ చేసిన రోహిత్ ఏకంగా 54 సిక్సర్లు బాదారు. ప్రపంచ కప్ చరిత్రలో 50కి పైగా సిక్సర్లు కొట్టిన ఏకైక బ్యాటర్‌గా ఆయన ప్రపంచ రికార్డు సృష్టించారు. అంతేకాకుండా ఒకే ఒక్క వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన రికార్డు కూడా ఆయన పేరిటే ఉంది. 2023 ప్రపంచ కప్‌లో రోహిత్ ఒక్కడే 31 సిక్సర్లు సాధించి చరిత్ర సృష్టించారు.

### రెండో స్థానంలో క్రిస్ గేల్

ఈ సిక్సర్ల జాబితాలో వెస్టిండీస్ మాజీ డాషింగ్ ఓపెనర్ క్రిస్ గేల్ రెండో స్థానంలో నిలిచారు. ప్రపంచ కప్ చరిత్రలో ఆయన మొత్తం 49 సిక్సర్లు బాదారు. అలాగే ఆస్ట్రేలియా ఆటగాడు గ్లెన్ మాక్స్‌వెల్ 43 సిక్సర్లతో మూడో స్థానంలో ఉండగా, డేవిడ్ వార్నర్ 41 సిక్సర్లతో నాలుగో స్థానాన్ని దక్కించుకున్నారు. సంచలన బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లను వణికించిన ఈ ఆటగాళ్లు వరల్డ్ కప్ టోర్నమెంట్లలో తమదైన ముద్ర వేశారు.

### భారత్ తరపున టాప్-5 సిక్సర్ల వీరులు

వన్డే ప్రపంచ కప్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన భారతీయ బ్యాటర్ల జాబితాను పరిశీలిస్తే, రోహిత్ శర్మ తర్వాత సచిన్ టెండూల్కర్ 27 సిక్సర్లతో రెండో స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ 25 సిక్సర్లు, శ్రేయస్ అయ్యర్ 24 సిక్సర్లు సాధించారు. ఆ తర్వాత స్థానాలలో వీరేంద్ర సెహ్వాగ్ (18 సిక్సర్లు), ఎంఎస్ ధోనీ (15 సిక్సర్లు), కేఎల్ రాహుల్(14 సిక్సర్లు), కపిల్ దేవ్ (14 సిక్సర్లు), విరాట్ కోహ్లీ (14 సిక్సర్లు) నిలిచారు. ఆశ్చర్యకరంగా విరాట్ కోహ్లీ ఈ జాబితాలో టాప్-5లో కూడా లేకపోవడం గమనార్హం.

### 2027 వరల్డ్ కప్ లక్ష్యంగా టీమిండియా సన్నాహాలు

రాబోయే 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకొని బీసీసీఐ ప్రణాళికలు రచిస్తోంది. యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇస్తూనే సీనియర్ల అనుభవాన్ని జట్టు విజయం కోసం ఉపయోగించుకోవాలని భావిస్తున్నారు. రోహిత్ శర్మ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ మరిన్ని రికార్డులు బద్దలు కొట్టడానికి సిద్ధమవుతున్నారు. ప్రపంచ కప్ వేదికలపై భారత జట్టు మరింత మెరుగైన ప్రదర్శన కనబరిచి మరోసారి ట్రోఫీని ముద్దాడాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# భారతీయ క్రికెటర్లకి షాక్..

## గ్రౌండ్‌లో ప్రాక్టీస్ చేస్తుండగా లక్ష విలువైన బ్యాట్లు చోరీ




**భారతీయ క్రికెట్ సర్కిల్లో ఒక ఆశ్చర్యకరమైన ఘటన చోటుచేసుకుంది. ప్రముఖ పేస్ బౌలర్ దీపక్ చాహర్‌కు చెందిన అత్యంత ఖరీదైన బ్యాట్లు ప్రాక్టీస్ గ్రౌండ్ నుంచి అపహరణకు గురయ్యాయి. మైదానంలో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ఈ సంఘటన జరగడం క్రికెట్ వర్గాలలో కలకలం రేపింది. ఈ విషయాన్ని స్వయంగా ఆ టెన్నిస్ స్టార్ సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. చోరీ అయిన బ్యాట్ల విలువ లక్షల్లో ఉండటంతో అందరూ విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దీపక్ చాహర్ తన ప్రాక్టీస్ గ్రౌండ్‌లో రోజూ ప్రాక్టీస్ చేస్తుంటారు. అయితే సాయంత్రం సమయంలో తనవద్ద ఉన్న మూడు ఖరీదైన బ్యాట్లు కనిపించకుండా పోయినట్లు ఆయన గుర్తించారు. ఈ బ్యాట్ల అసలు విలువ సుమారు రూ.1.5లక్షల ఉంటుందని ఆయన తెలిపారు. ఎంతో కష్టపడి సంపాదించుకున్న క్రీడా పరికరాలు ఇలా చోరీ కావడంతో ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అవి ఎంత ఖరీదైనవో తెలియక ఎవరైనా దొంగిలించి ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు.**

### దొంగలపై దీపక్ చాహర్ ఫన్నీ కామెంట్స్

ఈ ఘటనపై స్పందిస్తూ దీపక్ చాహర్ సోషల్ మీడియాలో సరదాగా, అదే సమయంలో వ్యంగ్యంగా స్పందించారు. "నా దగ్గరికి వచ్చి నేరుగా డబ్బులు అడిగి ఉంటే నేనే ఇచ్చేవాడిని భయ్యా. అంతేకానీ ఇలా బ్యాట్లు ఎందుకు ఎత్తుకెళ్లారు? బహుశా ఆ దొంగ వాటితో టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడుతుండవచ్చు లేదా ఎక్కడైనా అమ్మేస్తుండవచ్చు" అంటూ ఆయన ఫన్నీగా మాట్లాడారు. దొంగల తీరును ఉద్దేశించి ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

### పోలీసుల వద్దకు వెళ్లాలా?

తన బ్యాట్లను వెనక్కి తెచ్చుకోవడానికి తన ముందు కొన్ని మార్గాలు ఉన్నాయని దీపక్ చాహర్ సరదాగా చెప్పుకొచ్చారు. తాను పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని, లేదా ప్రభుత్వ పెద్దలను ఆశ్రయించవచ్చని పేర్కొన్నారు. అయితే అంతకంటే ముఖ్యంగా ఆ దొంగకు మంచి బుద్ధి ప్రసాదించి తన బ్యాట్లు తనకు తిరిగి ఇచ్చేలా చేయమని నేరుగా దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన నవ్వుతూ చెప్పారు. ఈ విభిన్నమైన స్పందన చూసి నెటిజన్లు రకరకాలుగా కామెంట్లు చేస్తున్నారు.

### దీపక్ చాహర్ క్రికెట్ కెరీర్ ప్రయాణం

34 ఏళ్ల వయసున్న దీపక్ చాహర్ గత కొంతకాలంగా భారత జాతీయ జట్టులో చోటు దక్కించుకోలేకపోతున్నారు. భారత్ తరపున ఆయన కొన్ని వన్డేలు అలాగే టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడారు. చివరిసారిగా 2022 డిసెంబర్‌లో వన్డే మ్యాచ్ ఆడగా, 2023 డిసెంబర్‌లో చివరి టీ20 మ్యాచ్‌లో పాల్గొన్నారు. ప్రస్తుతం జాతీయ జట్టులో అవకాశాలు రాకపోయినా దేశవాళీ క్రికెట్ అలాగే ఐపీఎల్‌పై పూర్తి దృష్టి పెట్టి కష్టపడుతున్నారు.

### ఐపీఎల్ లీగ్ ప్రయాణం

ఐపీఎల్ టోర్నమెంట్‌లో దీపక్ చాహర్ సుదీర్ఘ అనుభవం కలిగి ఉన్నారు. గతంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరపున సుదీర్ఘకాలం పాటు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఆ తర్వాత ఆయన ముంబై ఇండియన్స్ జట్టులో భాగమయ్యారు. ఐపీఎల్ లీగ్‌లో ఇప్పటివరకు 103 మ్యాచ్‌లు ఆడిన ఆయన 96 వికెట్లు పడగొట్టారు. మైదానంలో తన బౌలింగ్‌తో ప్రత్యర్థులను వణికించే ఈ స్టార్ ఆటగాడికి ఇలాంటి విచిత్రమైన అనుభవం ఎదురుకావడం చర్చనీయాంశమైంది.

# బస్సు దిగుతుండగా రోహిత్ శర్మకు ఊహించని ప్రమాదం..

## కోహ్లీ ఏం చేశాడంటే..?



వెస్టిండీస్‌పై తొలి వన్డేలో భారత్ ఘన విజయం సాధించిన తరువాత టీమ్ బస్సు వద్ద ఊహించని ఘటన చోటుచేసుకుంది. బస్సు దిగే సమయంలో రోహిత్ శర్మ ఒక్కసారిగా జారిపడ్డాడు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రోహిత్ పడిపోవడాన్ని చూసిన విరాట్ కోహ్లీ ఆందోళనగా కనిపించాడు.

వెస్టిండీస్‌తో తొలి వన్డేలో భారత జట్టు విజయం సాధించిన కొద్దిసేపటికే రోహిత్ శర్మకు అనుకోని ప్రమాదం ఎదురైంది. తిరువనంతపురంలో మ్యాచ్ ముగిసిన తరువాత టీమ్ బస్సు హోటల్‌కు చేరుకుంది. ఆటగాళ్లు బస్సు దిగి హోటల్‌లోకి వెళ్తున్న సమయంలో రోహిత్ ఒక్కసారిగా బస్సు మెట్ల వద్ద జారిపడ్డాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బస్సు మెట్ల వద్దకు రాగానే రోహిత్ అదుపుతప్పి కిందపడినట్లు వీడియోలో కనిపిస్తోంది. అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది వెంటనే అతడి వైపు వెళ్లారు. రోహిత్‌కు ఎంతమేర గాయమైందన్న విషయం మాత్రం స్పష్టంగా తెలియలేదు. ఘటన జరిగిన సమయంలో సమీపంలో ఉన్న విరాట్ కోహ్లీ (ఎఱతీఫ్ ఖశీష్ట్రశ్రీఱ) కూడా ఆందోళనగా కనిపించాడు. మ్యాచ్ విజయంతో టీమ్ హోటల్ వద్ద సందడి ఉండాల్సిన సమయంలో ఈ ఘటన అందరి దృష్టిని ఆకర్షించింది.

వీడియోలో కనిపిస్తున్న దృశ్యాల ప్రకారం రోహిత్ బస్సు నుంచి దిగేందుకు మెట్ల వద్దకు చేరుకున్నాడు. ఆ సమయంలోనే అతడి కాలు జారినట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా కిందపడటంతో అక్కడ ఉన్న భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. వారు రోహిత్ వైపు పరుగెత్తుకుంటూ వెళ్లారు. ఈ ఘటనలో రోహిత్‌కు తీవ్ర గాయం అయిందా లేదా అన్న సమాచారం తెలియలేదు. అందువల్ల అతడి ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి నిర్ధారణ లేని వివరాలను చెప్పడం సాధ్యం కాదు. ఈ ఘటనకు ముందు జరిగిన మ్యాచ్‌లో రోహిత్ భారత విజయానికి ఉపయోగపడే ఇన్నింగ్స్ ఆడాడు. భారత్ వెస్టిండీస్‌ను ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించింది. రోహిత్ 35 బంతుల్లో 32 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లో 2 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. శుభ్‌మన్ గిల్‌తో కలిసి రోహిత్ ఓపెనింగ్ భాగస్వామ్యంలో 74 పరుగులు జోడించాడు. దీంతో భారత ఛేజింగ్‌కు మంచి ఆరంభం లభించింది. మ్యాచ్‌లో తన వంతు సహకారం అందించిన రోహిత్, హోటల్‌కు చేరుకున్న తరువాత జరిగిన ఈ అనుకోని ఘటనతో వార్తల్లో నిలిచాడు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మీనాక్షి చౌదరి




టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల తార మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేకంగా పరిచయం చేయనవసరం లేదు. తన అద్భుతమైన అందం, నటనతో కుప్పల కొద్దీ అభిమానులను సొంతం చేసుకున్న ఈ బ్యూటీ, తాజాగా ఆధ్యాత్మిక భావంతో తిరుమలకు విచ్చేశారు. అందాల భామ మీనాక్షి చౌదరి కుటుంబ సమేతంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అత్యంత పవిత్రమైన శ్రీవారి సుప్రభాత సేవలో ఆమె స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుని తరించిపోయారు. దర్శనం ముగిసిన అనంతరం ఆలయ పవిత్రతకు ప్రతీక అయిన ధ్వజస్తంభానికి ఆమె భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి కలియుగ దైవాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందాన్నిచ్చిందని ఆమె ఈ సందర్భంగా మీడియాతో పంచుకున్నారు. శ్రీవారి ఆలయం వెలుపల నటి మీనాక్షి చౌదరిని గుర్తించిన భక్తులు, ఆమె అభిమానులు ఒక్కసారిగా ఎగబడ్డారు. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు తీవ్ర ఉత్సాహం చూపించారు. అభిమానులందరితోనూ మీనాక్షి ఎంతో సరదాగా, ఆప్యాయంగా ముచ్చటించారు. ఇదే సమయంలో తను ప్రస్తుతం నటిస్తున్న సినిమాలకు సంబంధించిన విశేషాలను, అప్‌డేట్లను అభిమానులతో పంచుకున్నారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు తన సినిమాల విశేషాలతో తిరుమల పర్యటనలో ఈ ముద్దుగుమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# విజయ్ సేతుపతి తల్లిగా జరీనా వహాబ్.. కంటతడి పెట్టిస్తున్న 'స్లమ్‌డాగ్' గ్లింప్స్



పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో, విలక్షణ నటుడు విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్లమ్‌డాగ్ 33 టెంపుల్ రోడ్'. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ సోమవారం ఓ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి తల్లి పాత్రలో సీనియర్ నటి జరీనా వహాబ్ నటిస్తున్నట్టు తెలుపుతూ, ఆమె పాత్రకు సంబంధించిన ఒక హృద్యమైన గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ వీడియోలో జరీనా వహాబ్ పోషిస్తున్న 'జుబేదా' పాత్రలోని భావోద్వేగ కోణాన్ని ఆవిష్కరించారు. ఒకప్పుడు రైల్వే స్టేషన్‌లో ఆత్మహత్య చేసుకోవాలనుకున్న ఆమె, ఆకలికి తట్టుకోలేక భిక్షమెత్తుకున్న సందర్భాన్ని గుర్తుచేసుకునే సన్నివేశం కంటతడి పెట్టిస్తుంది. ఒక బిచ్చగత్తె జీవితంలోని కఠిన వాస్తవాలను, ఆత్మగౌరవాన్ని, మాతృత్వంలోని ఆర్తిని ఈ సీన్ కళ్లకు కట్టినట్టు చూపించింది. సినిమాలోని ప్రధాన ఎమోషన్‌ను ఈ గ్లింప్స్ ప్రతిబింబిస్తోంది. ఇదిలా ఉండగా, కొద్ది రోజుల క్రితం ఈ సినిమా నుంచి టబు పాత్రకు సంబంధించిన గ్లింప్స్‌ను కూడా మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో ఆమె గౌరీ హెగ్డే అనే పవర్‌ఫుల్ ఇన్‌కమ్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్‌గా కనిపించనున్నారు. "మన స్టైల్‌లో ముందు షఉట్ చేస్తాం, తర్వాత మాట్లాడతాం" అంటూ ఆమె చెప్పే డైలాగ్ పాత్ర తీవ్రతను తెలియజేసింది. ఒకవైపు అంత పవర్‌ఫుల్ ఆఫీసర్, మరోవైపు ఇంతటి దీనస్థితిలో ఉన్న తల్లి పాత్రల మధ్య కథ ఎలా సాగుతుందనే ఆసక్తిని చిత్రబృందం పెంచింది. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి సరసన సంయుక్త హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ స్టార్ దునియా విజయ్, బ్రహ్మాజీ, వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలనం సృష్టించిన హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే షఉటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. పూరీ కనెక్ట్స్ బ్యానర్‌పై పూరీ జగన్నాథ్, చార్మీ కౌర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, జేబీ మోషన్ పిక్చర్స్ సమర్పిస్తోంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# నెట్‌ఫ్లిక్స్‌లో మెగాస్టార్ టాక్ షో..!



మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు మరో ఆసక్తికరమైన వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ కోసం చిరంజీవి ప్రత్యేకమైన మల్టీ-ఎపిసోడ్ టాక్ షో లేదా పాడ్‌కాస్ట్ చేయనున్నారనే ప్రచారం తాజాగా ఊపందుకుంది. సెప్టెంబర్ 28, 2026న పలు సినీ వార్తా సంస్థలు ఈ విషయాన్ని వెల్లడించాయి. అయితే నెట్‌ఫ్లిక్స్ లేదా చిరంజీవి నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. వార్తల ప్రకారం, ఈ కార్యక్రమాన్ని చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల, రచయిత-దర్శకుడు బీవీఎస్ రవి ఆలోచనతో రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. తొలుత చిరంజీవి జీవితంపై డాక్యుమెంటరీ సిరీస్ చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ, ఆయన స్వయంగా తన అనుభవాలను ప్రేక్షకులతో నేరుగా పంచుకునే పాడ్‌కాస్ట్ ఫార్మాట్ వైపు మొగ్గు చూపినట్లు కొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి. షోలో చిరంజీవి తన సుదీర్ఘ సినీ ప్రయాణం, కెరీర్‌లో ఎదురైన సవాళ్లు, విజయాలు, పరిశ్రమలోని అనుభవాలు వంటి అంశాలపై మాట్లాడే అవకాశం ఉందని సమాచారం. ప్రముఖ అతిథులతో సంభాషణలు ఉంటాయా, లేక చిరంజీవి తన అనుభవాలను స్వయంగా పంచుకుంటారా అనే విషయంలో మాత్రం ఇంకా స్పష్టత లేదు.చిరంజీవికి టాక్‌షో హోస్టింగ్ కొత్తేమీ కాదు. గతంలో ఆయన 'మీలో ఎవరు కోటీశ్వరుడు' కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. అలాగే 2024లో 'నిజం విత్ స్మిత'లో తన సినీ ప్రయాణంపై విస్తృతంగా మాట్లాడారు. ప్రస్తుతం షో పేరు, ఎపిసోడ్ల సంఖ్య, షఉటింగ్ ప్రారంభ తేదీ, స్ట్రీమింగ్ తేదీ వంటి వివరాలు అధికారికంగా వెల్లడికాలేదు. నెట్‌ఫ్లిక్స్ నుంచి ప్రకటన వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది.ంది.

# గంగా ఆసుపత్రికి రామ్ చరణ్ కృతజ్ఞతలు.. వైద్యుల సేవలకు ప్రశంసలు



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కోయంబత్తూరులోని గంగా ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలే ఆయన ఒక వైద్య ప్రక్రియ కోసం ఆసుపత్రిలో చేరారు. చికిత్స పూర్తయిన అనంతరం తనకు అందించిన అత్యుత్తమ సేవలను ప్రశంసిస్తూ సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేశారు. వైద్య ప్రక్రియలో భాగంగా అంకితభావం, నైపుణ్యంతో తనకు చికిత్స అందించిన డాక్టర్ ఎస్. రాజా సభాపతి, డాక్టర్ ఎస్. రాజశేఖరన్, డాక్టర్ ప్రవీణ్ భరద్వాజ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆసుపత్రిలో తనకు లభించిన సంరక్షణ పట్ల రామ్ చరణ్ పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. "గంగా ఆసుపత్రిలోని వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బందితో సహా ప్రతి ఒక్కరూ నన్ను ఎంతో ఆప్యాయంగా, ఆత్మీయంగా చూసుకున్నారు. నాకు అందించిన సేవలకు నేనెంతో రుణపడి ఉంటాను" అని తన పోస్టులో పేర్కొన్నారు. వారు చూపిన ప్రత్యేక శ్రద్ధకు చరణ్ ముగ్ధులయ్యారు. ఇదే సందర్భంలో గంగా ఆసుపత్రి సాధించిన ఓ అరుదైన ఘనతను కూడా ఆయన అభినందించారు. వైద్య రంగంలో అత్యుత్తమ పరిశోధనకు ఇచ్చే ప్రతిష్ఠాత్మక "నాస్ అవుట్‌స్టాండింగ్ రీసెర్చ్ పేపర్ అవార్డు"ను గంగా ఆసుపత్రి ఐదోసారి గెలుచుకోవడం పట్ల హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వైద్య రంగంలో ఆసుపత్రి చూపిస్తున్న అసమాన ప్రతిభకు ఇది సరైన గుర్తింపు అని కొనియాడారు. ప్రస్తుతం రామ్ చరణ్ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'పెద్ది' సినిమా చిత్రీకరణ సందర్భంగా రామ్ చరణ్ మణికట్టుకు గాయం కావడం తెలిసిందే. ఈ గాయానికి కొన్ని వారాల కిందట గంగా ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్నారు. తాజాగా, ఆ చికిత్సకు కొనసాగింపు ప్రక్రియను పూర్తి చేసుకున్నారు.

# ఓటీటీలోకి కార్తీ 'సర్దార్ 2'..

## ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్?



నటుడు కార్తీ హీరోగా దర్శకుడు పీఎస్ మిత్రన్ కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ 'సర్దార్'. దీనికి కొనసాగింపుగా తెరకెక్కిన చిత్రం 'సర్దార్ 2'. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని సాధించలేకపోయింది. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేక నిరాశ పరిచింది. థియేట్రికల్ రన్ ముగియడంతో ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ వేదికపై అలరించడానికి సిద్ధమైంది. 'సర్దార్ 2' మూవీ డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో దక్కించుకుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి ఈ చిత్రాన్ని డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించారు. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లోనూ ఈ చిత్రం వీక్షకులకు అందుబాటులోకి రానుంది. సెప్టెంబర్ 10న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం కేవలం మూడు వారాల వ్యవధిలోనే ఓటీటీలోకి రావడం గమనార్హం.

**కార్తీ ద్విపాత్రాభినయం.. నటీనటుల వివరాలు**

ఈ చిత్రంలో కార్తీ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేసి ఆకట్టుకున్నారు. రా ఏజెంట్ చంద్రబోస్ అలియాస్ 'సర్దార్'గా, ఇన్‌స్పెక్టర్ విజయ్ ప్రకాష్‌గా రెండు భిన్నమైన పాత్రల్లో అలరించారు. మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ కథానాయికలుగా నటించగా, ఎస్.జె.సూర్య కీలక విలన్ పాత్రలో మెరిశారు. ప్రిన్స్ పిక్చర్స్, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఎస్. లక్ష్మణ్ కుమార్, ఇషాన్ సక్సేనా ఈ చిత్రాన్ని నిర్మించారు. సామ్ సీఎస్ సంగీతం అందించగా, అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేసింది.

# నాగాలాండ్ సినిమా 'అంఘ్'కు అంతర్జాతీయ అవార్డు..

## ఆస్కార్‌కు మరో అడుగు



భారతీయ సినిమాకు మరో అరుదైన అంతర్జాతీయ గుర్తింపు లభించింది. నాగాలాండ్‌కు చెందిన కొన్యక్ భాషా చిత్రం 'అంఘ్' (రాఅస్త్రప్త) 2026 టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (TIFF)లో ప్రతిష్ఠాత్మక ప్లాట్‌ఫామ్ ప్రైజ్ గెలుచుకుంది. దర్శకుడు థేజా రియో తెరకెక్కించిన ఈ సినిమా ఆయన తొలి ఫీచర్ చిత్రం. ఈ విజయం నాగాలాండ్ సినిమా ప్రపంచాన్ని అంతర్జాతీయ ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లింది. 'అంఘ్' నాగాలాండ్‌లోని కొన్యక్ సమాజం, వారి సంస్కృతి, సంప్రదాయాలు, తరాల మధ్య వస్తున్న మార్పులను నేపథ్యంగా చేసుకుని రూపొందింది. 1960ల ప్రారంభంలో కథ సాగుతుంది. ఓ కొన్యక్ గ్రామాధిపతి అంఘ్వా, అతని కుమారుడి చుట్టూ కథ తిరుగుతుంది. ఆ సమయంలో సంప్రదాయ విశ్వాసాలు, క్రైస్తవ మత ప్రభావం, మారుతున్న సామాజిక పరిస్థితుల మధ్య కుటుంబంలోనూ విభేదాలు మొదలవుతాయి. అమెరికన్ మిషనరీ రాకతో తండ్రి, కుమారుడి ఆలోచనా ప్రపంచాలు మరింత భిన్న దిశల్లోకి వెళ్లడం సినిమాలో ప్రధాన అంశంగా కనిపిస్తుంది. 2026 టొరంటో ఫిల్మ్ ఫెస్టివల్‌లోని 12 సినిమాల ప్లాట్‌ఫామ్ పోటీలో 'అంఘ్' ఏకైక భారతీయ చిత్రం. సెప్టెంబర్ 20న ప్రకటించిన ఫలితాల్లో థేజా రియో చిత్రానికి ప్లాట్‌ఫామ్ ప్రైజ్ దక్కింది. సినిమాలోని ప్రత్యేక దృక్పథం, కథన శైలి, దర్శకుడి విజన్‌ను జ్యూరీ ప్రశంసించింది. జ్యూరీ అధ్యక్షుడు పాబ్లో ట్రాపెరో నేతృత్వంలోని బృందం సినిమా ప్రపంచాన్ని సున్నితంగా ఆవిష్కరించిన తీరును అభినందించింది.

**ఆస్కార్ రేసులోకి ఎలా వచ్చింది?**

౧×ఖీఖీ ప్లాట్‌ఫామ్ ప్రైజ్ సాధించడం 'అంఘ్'కు మరో కీలక అవకాశాన్ని తెచ్చింది. 2026 నుంచి అమల్లోకి వచ్చిన అకాడమీ కొత్త నిబంధనల ప్రకారం, నిర్దిష్ట అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో అవార్డు గెలుచుకున్న అర్హత కలిగిన నాన్-ఇంగ్లిష్ చిత్రాలు దేశ అధికారిక సమర్పణకు సంబంధం లేకుండానే ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో ఆస్కార్ పరిశీలనకు అర్హత పొందవచ్చు. అందువల్ల 'అంఘ్' 2027 అకాడమీ అవార్డుల ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో పరిశీలనకు అర్హత సాధించింది. అయితే దీనిని ఆస్కార్ నామినేషన్‌గా భావించకూడదు. ముందుగా చిత్రం పరిశీలన, షార్ట్‌లిస్ట్ తదితర దశలను దాటాల్సి ఉంటుంది.

**16 ఎంఎం ఫిల్మ్‌పై చిత్రీకరణ**

'అంఘ్'ను సినిమాటోగ్రాఫర్ ఆడమ్ పియెట్‌కెవిచ్తో కలిసి 16 ఎంఎం ఫిల్మ్‌పై చిత్రీకరించారు. నాగాలాండ్‌లోని ప్రకృతి, గ్రామీణ జీవనం, కొన్యక్ సంస్కృతిని కథలో భాగంగానే చూపించినట్లు చిత్రబృందం తెలిపింది. సినిమాలో స్థానిక కొన్యక్ నటీనటులతో పాటు స్కాటిష్ నటుడు డగ్లస్ హెన్షాల్ కూడా నటించారు. చిత్రంలోని పలువురు నటులకు ఇదే తొలి సినిమా అనుభవం.

**నాగాలాండ్ కథకు ప్రపంచ వేదిక**

నాగాలాండ్‌లోని కొన్యక్ సమాజాన్ని బయటి వ్యక్తుల దృష్టితో కాకుండా, ఆ సమాజానికి దగ్గరగా ఉన్న దృక్పథంతో చూపించాలనే ఉద్దేశంతో సినిమా రూపొందించినట్లు థేజా రియో వెల్లడించారు. సంప్రదాయం, కుటుంబం, మత మార్పులు, ఆధునికత మధ్య తరాల సంఘర్షణను కథ ద్వారా ఆవిష్కరించిన 'అంఘ్'.. ఇప్పుడు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ వేదికపై చర్చకు వచ్చింది. ౧×ఖీఖీలో లభించిన గుర్తింపు నాగాలాండ్‌కు చెందిన స్థానిక కథలను ప్రపంచ ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లే మరో ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339